నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ శుక్రవారం 30-4-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 224 పేజీలు: 4 వెల: రూ.1/-

అసోంలో ఎన్‌కౌంటర్..

ఉల్ఫా కీలక నేత హతం

దిస్పూర్, ఏప్రిల్ 29:: పశ్చిమ అసోంలోని బొంగైగావ్ జిల్లాలో గురువారం తెల్లవారు జామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉల్ఫా ఉగ్రవాద సంస్థకు చెందిన కీలక నేత హతమయ్యాడు. మృతుడిని ఉల్ఫా ఉగ్రవాద సంస్థకు చెందిన వెస్ట్రన్ కమాండర్ ద్విపెన్ సౌద్‌గా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా మరో వ్యక్తిని పోలీసు బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. ఉన్నత వర్గాలకు చెందిన కొందరిని అపహరించేందుకు ప్రణాళికలు వేస్తున్నారన్న సమాచారాన్ని పోలీసులు అందుకొని.. కుట్రను భగ్నం చేశారు. ఈ క్రమంలో మణిక్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బేసిమారి వద్ద కాల్పులు జరగ్గా.. పోలీసు కాల్పుల్లో ద్విపెన్ సౌద్ మృతి చెందాడు.పాండుమ్ రాయ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి తుపాకీతో పాటు గ్రెనేడ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీనియర్, మోస్ట్ వాంటెండ్ అయిన రాజ్‌ఖోమా గతేడాది పోలీ సులకు లొంగిపోయిన అనంతరం.. దిపెన్ సౌద్ ఇటీవల వెస్ట్రన్ కమాండర్‌గా నియా మకమయ్యాడు. ఇటీవల ఉల్ఫా ఉగ్రవాదులు ఓఎన్‌జీకి చెందిన ముగ్గురు కార్మికులను అపహరించిన కొద్ది రోజుల తర్వాత ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. నాగాలాం డ్‌లో ఇద్దరు కార్మికులను గుర్తించినా.. మరొకరి ఆచూకీ దొరకలేదు. అతను ఉల్ఫా–1 ఉగ్రవాదుల చెరలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

కూకట్ పల్లి హెచ్ డి ఎఫ్ సి ఎటిఎం వద్ద కాల్పులు - దోపిడి..

హైదరాబాద్ , ఏప్రిల్ 29: కూకట్ పల్లి హెచ్ డి ఎఫ్ సి ఎటిఎం వద్ద గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపి నగదును దోచుకుపోయారు.. వివరాలలోకి వెళితే నిత్యం రద్దీగా ఉంటే కూకట్ పల్లిలో కాల్పులు కలకలం సృష్టించింది. ఇక్కడి హెచ్ డి ఎఫ్ సి ఎటిఎం లో సిబ్బంది నేటి ఉదయం నగదు నింపుతుండగా ఇద్దరు దుండగలు తుపాకితో కాల్పులు జరిపారు.. ఈ కాల్పులలో సెక్యూరిటీ గార్డ్, మరోకరు గాయపడ్డారు.. కాల్పులు జరిపిన దుండగలు ఆ వెంటనే ఎటిఎం చెస్ట్ లో ఉన్న క్యాష్ ను దోచుకెళ్లారు.. ఆ వెంటనే మెరుపు వేగంతో దుండగులు పరారయ్యారు.. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.. గాయపడిన వారిని చికిత్స కోసం హాస్పటల్ కు తరలించారు..

ప్రధాని నరేంద్రమోదీతో ఆర్మీ చీఫ్ నరవాన భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:: దేశంలో కరోనా మహమ్మారి విస్తృతంగా విస్తరిస్తున్నది. రోజూ లక్షల్లో కొత్త కేసులు, వేలల్లో మరణాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ వివిధ రంగాల వారితో కరోనా పరిస్థితిపై చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే వైద్యరంగ ప్రముఖులతోపాటు, ఫార్మా పరిశ్రమ నిపుణులతో చర్చించిన ఆయన, ఇటీవల సీడీఎస్ బిపిన్ రావత్, ఎయర్ చీఫ్ మార్షల్ ఆర్‌కేఎస్ బౌదరియాతో కూడా కరోనా కట్టడిపై చర్చించారు.

తాజాగా ఈ మధ్యాహ్నం ఇండియన్ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవానెతో కూడా ప్రధాని నరేంద్రమోదీ భేటీ అయ్యారు. కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో ఆర్మీ ఇప్పటికే పోషిస్తున్న, ఇకపై పోషించాల్సిన పాత్ర గురించి ఈ సందర్భంగా చర్చించారు. కరోనా సోకిన సాధారణ పౌరులకు చికిత్స కోసం ఆర్మీ ఆస్పత్రులను తెరువాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఈ వివరాలను ఢిల్లీలోని ప్రధాని కార్యాలయం మీడియాకు వెల్లడించింది.

తెలంగాణలో లాక్‌డౌన్‌పై మంత్రి ఈటల స్పష్టత

హైదరాబాద్, ఏప్రిల్ 29:: తెలంగాణలో లాక్‌డౌన్ పెట్టే ఆలోచన లేదని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రేపట్నుంచి 19 జిల్లా డయాగ్నొస్టిక్ హబ్‌లు ప్రారంభిస్తామన్నారు.

హోం ఐసోలేషన్‌లో ఉన్న వారికి జిల్లా డయాగ్నొస్టిక్ కేంద్రాల్లో రక్త పరీక్షలు నిర్వహిస్తామన్నారు. హోం ఐసోలేషన్‌లో ఉన్న వారు 3, 4 రోజులకు ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో ఔషధాలు, ఆక్సిజన్ ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఈటల హెచ్చరించారు. తెలంగాణలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన రోగులకు చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

కేంద్రం కేటాయించే వ్యాక్సిన్లను బట్టి రాష్ట్రంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. టీకాలు వచ్చే పరిస్థితిని బట్టి ప్రణాళికలు రూపొదిగుమతి చేసుకునేందుకు కేంద్రం అనుమతి ఇస్తుందా? అని ప్రశ్నించారు. ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి టీకా వేసే అవకాశం ఉంది. టీకా, కొవిడ్ పరీక్షలు వేర్వేరు కేంద్రాల్లో ఉండాలన్న వాదన కూడా ఉందన్నారు. దీనిపై ఆలోచిస్తామన్నారు. వ్యాక్సిన్ల కోసం పకడ్బందీగా కార్యాచరణ రూపొందిస్తామని మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

టి ఎస్ పి ఎస్ సి ఛైర్మన్, సభ్యులను నాలుగు వారాలలోగా నియమించండి - హైకోర్టు ఆదేశం..

హైదరాబాద్ , ఏప్రిల్ 29: తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, సభ్యులను నాలుగు వారాలలోగా నియమించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.. టి? ఎస్ పి ఎస్ సి బోర్డులో ఛైర్మన్ తో సహా సభ్యుల పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ ఉద్యోగాల నియమాకాలు జరగడం లేదంటూ వేసిన పిల్ పై హైకోర్టులో నేడు విచారణ జరిగింది.. ప్రస్తుతం టి ఎస్ పి ఎస్ సి ఇన్ ఛార్జీ ఛైర్మన్ తో మాత్రమే నడుస్తున్నదని కోర్టు దృష్టికి తెచ్చారు పిటిషనర్.. ఛైర్మన్, ఇతర సభ్యులు పదవీ కాలం ముగియడంతో గత సంవత్సర కాలంగా టిపిఎస్ సిలో కార్యకలాపాలు కుంటు పడ్డాయని హైకోర్టులో వాదనలు వినిపించారు.. లక్షలాది మంది నిరుద్యోగులు నోటిఫికేషన్ ల కోసం ఎదురు చూస్తున్నారని, నోటిఫికేషన్ లు విడుదల కాకపోవడంతో కొందరు నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని కూడా కోర్టులో ప్రస్తావించారు.. దీంతో నాలుగు వారాలలో ఛైర్మన్ తో సహా ఇతర సభ్యులను కమిషన్ లో నియమించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది..

సమన్వయంతో పని చేద్దాం..కరోనాను తరిమేద్దాం

వరంగల్, ఏప్రిల్ 29:: కరోనా తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ అన్నారు. కరోనా ఉధృతంగా ఉన్న నేపథ్యంలో నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొవిడ్ తీవ్రత, నివారణ చర్యలు, వసతులపై వరంగల్ రూరల్ కలెక్టర్ కార్యాలయం నుంచి 5 జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ..కోవిడ్ రాకుండా కట్టడి చేయాలి.అడిగిన వారికి టెస్ట్ లు చేయాలి. లక్షణాలు లేకున్నా, కొద్దిగా ఉన్నా పాజిటివ్ వస్తే ఇంటి దగ్గర ఐసోలేషన్ ఉంచేందుకు కౌన్సెలింగ్ ఇచ్చి తగిన మందులు ఇవ్వాలన్నారు. కొవిడ్ హాస్పిటల్లో ఆక్సిజన్ సరిపడా ఉందా, లేదు ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు.

అలాగే గ్రౌండ్ లెవెల్లో ప్రజలకు కొవిడ్ పై సరైన అవగాహన కల్పించడం, ఆ స్థాయిలో అందించే వసతులు కల్పించేలా చూడాలని మంత్రులు తెలిపారు. కలెక్టర్లు.. మీ పరిధిలో ఉన్నవి మీరు చేయండి. లేనివి మా దృష్టికి తెస్తే మా ప్రయత్నం మేము చేస్తాం. మీ కృషికి మేము అండగా నిలవాలన్నదే మా తాపత్రయమని వారు స్పష్టం చేశారు.

ప్రైవేట్ హాస్పిటల్ లో చేరుకున్నది కూడా మన ప్రజలే కాబట్టి వారికి ఆక్సిజన్ సరఫరా చేసే అవకాశం ఉంటే చేయాలి. మీకు ఏ కొరత ఉన్నా మా దృష్టికి రాతపూర్వకంగా తీసుకురండి. ఆరోగ్య మంత్రి, అధికారులతో నిత్యం మాట్లాడుతున్నాం. వీలైనంత వరకు కొరత లేకుండా చేసి సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

అలాగే ఐసోలేషన్ కేంద్రాలు ఎక్కువగా పెట్టాలని అధికారులకు సూచించారు. ఎక్కువగా హెల్ప్ లైన్ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎన్ని విధాల అయితే అన్ని విధాలా ప్రజలను ఆదుకోవాలన్నారు. ఎంజీఎంలోని 1250 బెడ్లను పూర్తిగా కొవిడ్ హాస్పిటల్‌గా చేస్తున్నాం.

ఎంజీఎం హాస్పిటల్ లో ఆక్సిజన్ ఇబ్బంది లేదు. ఇక్కడ ఎక్కువ రోగులు చనిపోతున్నారని తప్పుడు వార్తలు వస్తున్నవి. అవి నిజం కాదన్నారు. కాగా, జనరల్ రోగులను కేఎంసీకి పంపించే ప్రయత్నం చేస్తున్నాం. రేపటి నుంచి ఇది ప్రారంభం అవుతుందని తెలిపారు.

ఉపాధి హామీ పథకం చిన్న చిన్న గ్రూపులు చేసి పని చేయించండి. వారికి కోవిడ్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మాస్క్ లు లేకపోతే ఫైన్ వేయడం కచ్చితంగా అమలు చేయాలి. గుంపులు, గుంపులు తిరగకుండా కట్టడి చేయాలన్నారు.

కరోనా బాధితుల కోసం డయాగ్నోస్టిక్ సెంటర్లు!

హైదరాబాద్ , ఏప్రిల్ 29:కేంద్రం ఇప్పటి వరకు కరోనా విషయంలో రాష్ట్రలకు పెద్దగా చేసింది ఎం లేదని తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. వ్యాక్సిన్లు, ఇంజక్షన్లు అన్ని కేంద్రం చేతిలోనే పెట్టుకున్నారన్నారు. కేంద్రం చేయాల్సిన తప్పులన్ని చేసి రాష్ట్రాలను నిందించడం సరికాదని పేర్కొన్నారు. ఏడాది నుండి కరోనా కారణంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం పాటిస్తుందని చెప్పారు. రాష్ట్రంపై కొంతమంది చేస్తున్న ఆరోపణలు అర్థ రహితమన్నారు

తెలంగాణలో పొరుగు రాష్ట్రాలకు చెందిన వారికి కూడా వైద్యం అందిస్తున్నామని మంత్రి ఈటెల చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుండి తెలంగాణకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తుంటారని చెప్పారు. ఈ నేపథ్యంలో కేసులు పెరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుండి 19 డయాగ్నోస్టిక్ సెంటర్లలో వివిధ పరీక్షలను నిర్వహించేలా సీఎం ఆదేశించారన్నారు. 19 జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కరోనా బాధితుల కోసం ఈ సెంటర్లను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. నల్గొండ, ఆసిఫాబాద్. జగిత్యాల్, జనగామ, జోగులంబ, కొత్తగూడెం, మెదక్, ములుగు, సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో లాబ్స్ అందుబాటులో తీసుకొచ్చామన్నారు.

తెలంగాణకు ఆక్సిజన్ 360 టన్నులను కేటాయించిదని తెలిపారు. అయితే, కేసులు పెరిగే అవకాశం ఉన్నందున ఆక్సిజన్ 600 మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్రన్ని కోరినట్లు ఈటెల తెలిపారు. రాష్ట్రాలలో నెలకొన్న విపత్కర పరిస్థితుల పట్ల కేంద్రమే బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. వ్యాక్సిన్ విషయంలో కేంద్రం మరోసారి పునరాలోచించాలని కోరారు. రెమిడెసివర్ ఇంజక్షన్ పై కేంద్రం ఇష్టం వచ్చిన రేట్లు పెంచిందని మండిపడ్డారు. మూడు వేల రూపాయలు ఉన్న ఇంజక్షన్ రూ.30 వేలకు అమ్ముతున్నారన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ లాంటి దేశాలు కూడా ఇండియాకు సహాయం చేస్తాం అన్న పరిస్థితికి దేశం వచ్చిందన్నారు. తెలంగాణలో 18 ఏళ్ళు పైబడిన వారు 1.7 కోట్ల మంది ఉన్నారని తెలిపారు. వీళ్లకు రెండు డోసుల చొప్పున మూడు కోట్ల డోసులు అవసరం ఉన్నాయని చెప్పారు. వ్యాక్సిన్ గురించి భారత్ బయోటెక్, రెడ్డి లాబ్స్ తో ఇప్పటికే సీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక భేటీ జరిగిందని తెలిపారు. లాక్ డౌన్ ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదు ఈటెల స్పష్టం చేశారు.

కరోనా నుంచి కోలుకున్న మాజీ ప్రధాని మన్మోహన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: : మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ కరోనా నుంచి కోలుకున్నారు. ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్)లోని ట్రామా సెంటర్ నుంచి డిశ్చార్జి అయ్యారు. ఈ మేరకు మన్మోహన్ డిశ్చార్జి అయినట్టు ఎయిమ్స్ ట్వీట్ చేసింది. ఈ నెల 19న ఆయన కరోనా బారినపడ్డారు. దీంతో వెంటనే చికిత్స కోసం ఎయిమ్స్‌లో చేరారు. వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్న అనంతరం కరోనా పాజిటివ్‌గా పరీక్షలు చేశారు. గత నెల మార్చి 4న తొలి డోసు, ఏప్రిల్ 3న రెండో డోసు తీసుకున్న విషయం తెలిసిందే. కరోనా బారినపడిన మన్మోహన్ కోలుకువాలని ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా, రాహుల్ గాంధీ తదితర ప్రముఖులు త్వరగా కోవాలని ఆకాంక్షించారు.

కేంద్ర ప్రభుత్వంపై మంత్రి ఈటల ఫైర్

హైదరాబాద్ , ఏప్రిల్ 29: కేంద్ర ప్రభుత్వంతో పాటు తెలంగాణకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ నిప్పులు చెరిగారు. బీజేపీ నేతలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. అన్నీ కేంద్రం చేతుల్లో పెట్టుకుని రాష్ట్రాలపై ఆరోపణలు చేయడం సరికాదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయో పరిశీలించి మాట్లాడితే బాగుంటుంది. తెలంగాణలో 4 రాష్ట్రాలకు చెందిన రోగులకు చికిత్స అందిస్తున్నామని తెలిపారు. మేం కేంద్రాన్ని విమర్శించట్లేదు.. వారే విమర్శిస్తున్నారు. కరోనా కట్టడిలో దేశంలోనే సమర్థంగా వ్యవహరిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. సాయం చేసే స్థితి నుంచి చిన్న దేశాల సాయం పొందే పరిస్థితి భారత్‌కు వచ్చిందని ఈటల రాజేందర్ అన్నారు.

ఆక్సిజన్ లేక చనిపోవడం దేశానికే అవమానకరం

కరోనా రోగులు సరిపడా ఆక్సిజన్ లేక చనిపోవడం దేశానికి అవమానకరం అని మంత్రి ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయే అవకాశం ఉంటుంది. అవసరమైన ఆక్సిజన్‌ను కేంద్రం యుద్ధ ప్రతిపాదికన సరఫరా చేయాలన్నారు. తెలంగాణకు 600 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ కావాలని కోరాం. కానీ రాష్ట్రానికి 306 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్‌ను మాత్రమే కేటాయించింది. రాష్ట్రానికి దగ్గర ప్రాంతాల నుంచి ఆక్సిజన్ ఇవ్వాలని కోరినప్పటికీ వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న రాష్ట్రాల నుంచి ఆక్సిజన్‌ను కేటాయించారు.

కేంద్రం ఉచితంగా వ్యాక్సిన్ ఇవ్వాలి

కేంద్రం ఉచితంగా వ్యాక్సిన్ ఇవ్వాలని మంత్రి ఈటల డిమాండ్ చేశారు. వ్యాక్సిన్ డోసుల ఉత్పత్తి యుద్ధ ప్రతిపాదికన పెరగాలి. వ్యాక్సిన్ లేకపోతే గందరగోళమవుతుందని అధికారులు చెప్తున్నారు. రాష్ట్రంలో 18–44 ఏండ్ల మధ్య వారికి 3.5 కోట్ల టీకాలు కావాలి. రెండు కంపెనీల ఉత్పత్తి 6 కోట్లే అంటున్నారు. వ్యాక్సిన్ విషయంలో కేంద్రం స్పష్టమైన ప్రణాళికను ప్రకటించాలి అని ఈటల డిమాండ్ చేశారు.

రాష్ట్రాలను తప్పబడుతున్న కేంద్రం ఏం చేసింది?

రెమ్‌డెసివివర్ తక్కువకు తయారు చేసి ఎక్కువకు అమ్ముతున్నారు. దీనిపై కేంద్రం దృష్టి సారించి రెమ్‌డెసివిర్ లాంటి ఔషధాల ఉత్పత్తి పెంచాలి. కేంద్రం నియంత్రణ చేయడం కాదు.. సరిపడా డోసులు పంపాలన్నారు. ఔషధాలు బ్లాక్ మార్కెట్‌కు పోకుండా చూడాలన్నారు. కరోనా టెస్టింగ్ కిట్ల ధరలు కూడా పెంచారు. కేంద్రానికి అన్నింటిపైనా నియంత్రణ ఉండాలి. కరోనా కట్టడిలో రాష్ట్రాలను తప్పుబడుతున్న కేంద్రం ఏం చేసింది? అని ప్రశ్నించారు. 3.5 కోట్ల టీకాలు 3 నెలల్లో ఇవ్వాలని అనుకుంటున్నాం. దిగుమతి చేసుకునేందుకు కేంద్రం అనుమతి ఇస్తుందా? అని అడిగారు. జాతీయ విపత్తు సమయంలో కేంద్రం అన్నింటినీ నియంత్రణ చేయలేదా? అని మంత్రి ఈటల రాజేందర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ పై హైకోర్టు ఆగ్రహం..

హైదరాబాద్ , ఏప్రిల్ 29: కరోనా సెకండ్ వేవ్ విజృభిస్తున్న సమయంలో రెండు నగర పాలక సంస్థలకు, అయిదు మునిసిపాలీటీలకు ఎన్నికలు నిర్వహించడం పట్ల హైకోర్టు రాష్ట్ర ఎన్నికల కమిషన్ పై ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఈ ఎన్నికలపై దాఖలైన పిల్ ను నేడు విచారించిన హైకోర్టు ఎన్నికల కమిషన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది..ఫిబ్రవరిలో సెకండ్ వేవ్ ప్రారంభమైనా ఏప్రిల్లో ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటని నిలదీసింది.. క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఎన్నికలకు వెళ్లడం ఏమిటని ఘాటు వ్యాఖ్యలు చేసింది.. ప్రజలు ప్రాణాలు పోతుంటే ఎన్నికలు ముఖ్యమయ్యాయా అంటూ ఎన్నికల సంఘం అధికారులను కడిగేసింది.. యద్ధం వచ్చినా, అపత్కాలంలో ప్రజలు ఉన్నా ఎన్నికలు నిర్వహించాల్సిందేనా అంటూ ప్రశ్నించింది.. ప్రభుత్వ సమన్వయంతో ఎన్నికలకు వెళ్లామని ఎన్నికల కమిషన్ న్యాయవాది ఇచ్చిన సమాధానంపై మరింత మండిపడింది.. ఎన్నికల నిర్వహించే విషయంలోనూ, వాయిదా విషయంలో ఎన్నికల సంఘానికి అధికారం లేదా అంటూ ఎన్నికల కమిషన్ విధులు, బాధ్యతలను గుర్తు చేసింది.. కనీసం ఎన్నికల ప్రచార సమయాన్ని సైతం కుదించకపోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించింది.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఆయా ప్రాంతాలలోని అధికారులు కరోనా నియంత్రణను దూరం పెట్టి ఎన్నికల విధులలో పాల్గొన వలసిన పరిస్థితి ఏర్పడిదంటూ ఎన్నికల సంఘం నిర్ణయాన్ని తప్పు పట్టింది.. ప్రజలను కాపాడవలసిన సమయంలో ఈ ఎన్నికలు ఏమిటని అంటూ నేటి మధ్యాహ్నం ఎన్నికల సంఘానికి చెందిన అధికారులు హైకోర్టులో హాజరుకావలసిందిగా ఆదేశాలు జారీ చేసింది..

భద్రతకు రక్షణ కవచాలు సిసి కెమెరాలు

–కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్. ఏప్రిల్ 29:(నేటినిజం ప్రతినిధి):సిసి కెమెరాలు భద్రతకు కవచంలా పనిచేస్తాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు ఏవైనా జరిగిన సందర్భాలలో ఈ సిసి కెమెరాల్లో నిక్షిప్తం అయిన దృశ్యాలు ఆధారాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.

నేనుసైతం కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని ఖాన్‌పురా, హుస్సేనీపురా ప్రాంతాల్లో ఏర్పాటైన 33 సిసి కెమెరాలను గురువారంనాడు పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని ప్రాంతాలు సిసి కెమెరాల ఏర్పాటుతో నిఘానేత్రంలో కొనసాగుతున్నాయన్నారు. ప్రతిదృశ్యం నిక్షిప్తం కావడం వల్ల ఎలాంటి సంఘటన జరిగినా నిందితులు గుర్తించబడుతారని చెప్పారు. ఒకవ్యక్తి ఇంటి నుండి బయటకు వెళ్ళి ఒకగంటపాటు బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇప్పటి వరకు 50 కెమెరాల్లో నిక్షిప్తం కాబడుతున్నారని, ఇలా 200 కెమెరాల్లో నిక్షిప్తం అయ్యేలా సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తాజాగా ఏర్పాటు చేసిన కెమెరాలకు జియోట్యాగింగ్ చేసి కమాండ్‌కంట్రోల్‌సకు అనుసంధానం చేశామని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని కొన్ని ఏరియాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి ఈ సిసి కెమెరాల ఏర్పాటులో భాగస్వాములుకావాలని కోరారు. పోలీస్‌శాఖ సిసి కెమెరాల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలకు ప్రజాప్రతినిధులు, అన్నివర్గాల ప్రజలు తమవంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. తమ ఇంట్లో, ఏరియాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను సెల్‌ఫోన్లకు అనుసంధానం చేసుకోవచ్చని, ఎక్కడ ఉన్నా ఇక్కడ పరిస్థితులను గమనించే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న కరోనా వాక్సిన్‌ను వేయించుకునేందుకు ముందుకురావాలన్నారు. వాక్సిన్ తీసుకోవడం వల్ల 95శాతం రక్షణ ఉంటుందని తెలిపారు.

ఇంట్లోనే కోలుకుంటారు.. ఆరోగ్యమంత్రిగా కాదు, డాక్టర్‌గా చెబుతున్నా!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:: కరోనా బారిన పడిన వాళ్లలో చాలా వరకు ఇళ్లలోనే కోలుకుంటారు. కేవలం డాక్టర్‌తో టచ్‌లో ఉంటే చాలు. కంగారు పడి అటూ ఇటూ పరుగెత్తకండి.

ఇది ఓ ఆరోగ్యమంత్రిగా కాదు డాక్టర్‌గా చెబుతున్నా అని అన్నారు కేంద్ర ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్. భయపడి హాస్పిటల్స్‌కు పరుగెత్తవద్దని ఆయన సూచించారు. నిజంగా ఆక్సిజన్ అవసరమైతే తీసుకోండి.. కానీ సరైన అవగాహన లేకుండా మాత్రం వద్దు అని హర్షవర్ధన్ అన్నారు.

ఇక ఇప్పటి వరకూ రాష్ట్రాలకు 16 కోట్ల వ్యాక్సిన్ డోసులు ఇచ్చామని, అందులో 15 కోట్ల డోసులు ఇవ్వగా.. రాష్ట్రాల దగ్గర మరో కోటి డోసులు ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. మరో రెండు, మూడు రోజుల్లో మరికొన్ని లక్షల వ్యాక్సిన్ డోసులు కూడా పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వ్యాక్సినేషన్ ప్రారంభమైనప్పటి నుంచీ ఒక్క రోజు కూడా రాష్ట్రాలు వాళ్ల సామర్థ్యం కంటే తక్కువ వ్యాక్సిన్లు ఇవ్వలేదని హర్షవర్ధన్ తేల్చి చెప్పారు.

ఇక ఆక్సిజన్ కొరతపైనా ఆయన స్పందించారు. గతంలోనూ ఆక్సిజన్ అవసరమైన మేర అందుబాటులో ఉన్నదని, ఇప్పుడు వివిధ వనరుల నుంచి ఆక్సిజన్ సేకరిస్తున్నామని చెప్పారు. పరిశ్రమలు, విదేశాల నుంచి సేకరించి, స్టోరేజ్ ట్యాంకర్లు, క్రయోజనిక్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఆక్సిజన్ గురించి సరైన సమాచారం అందుబాటులో ఉంచేలా చూడాలని కూడా ఆయన కోరారు.

కరోనా సోకి 577 మంది టీచర్లు బలి..

లక్నో, ఏప్రిల్ 29: ఉత్తరప్రదేశ్‌లో కరోనా మహమ్మారి విలయ తాండవం చేస్తోంది. యూపీ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న 577 మంది టీచర్లు కరోనా బారిన పడి చనిపోయారు. ఈ మేరకు యూపీ ఎన్నికల సంఘానికి టీచర్స్ యూనియన్ ప్రతినిధులు.. టీచర్ల మరణాలపై నివేదిక సమర్పించారు. మే 2న జరగాల్సిన కౌంటింగ్‌ను వాయిదా వేయా లని ఎన్నికల సంఘాన్ని టీచర్లు కోరారు.

ఈ సందర్భంగా యూపీ శిక్షక్ మహాసంఘ్ ప్రెసిడెంట్ దినేష్ చంద్ర శర్మ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయుల్లో కొంత మందికి కరోనా సోకింది. 71 జిల్లాల నుంచి 577 మంది టీచర్లు కరోనా సోకి మరణించారు అని తెలిపారు. టీచర్ల మరణా లపై వివరణ ఇవ్వాలని అలహాబాద్ కోర్టు మంగళవారం యూపీ ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ క్రమంలో స్పెషల్ వర్క్ ఆఫీసర్ ఎన్‌కే సింగ్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులకు టీచర్ల మరణాలపై 24 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.

తమిళనాడులో కొవిడ్ ఆంక్షల పొడగింపు

చెన్నై, ఏప్రిల్ 29:ల: కొనసాగుతున్న కొవిడ్ కేసుల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 20న అమలులోకి తీసుకువచ్చిన నైట్‌కర్ఫ్యూ, ఇతర ఆంక్షలు తదుపరి ఉత్త

రష్యా సమాఖ్య అధ్యక్షుడు పుతిన్‌తో టెలిఫోన్ లో సంభాషించిన - ప్రధానమంత్రి

హైదరాబాద్ , ఏప్రిల్ 29:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఈ రోజు, రష్యా సమాఖ్య అధ్యక్షుడు గౌరవనీయులు వ్లాదిమిర్ పుతిన్ తో టెలిఫోన్ లో సంభాషించారు.

ప్రస్తుతం ఆందోళన కలిగిస్తున్న కోవిడ్-19 మహమ్మారి పరిస్థితిపై ఇరువురు నాయకులు చర్చించారు. భారత ప్రజలకు, ప్రభుత్వానికీ సంఘీభావం తెలియజేస్తూ, ఈ విషయంలో రష్యా అన్ని విధాలా సహకరిస్తుందని, అధ్యక్షుడు పుతిన్, తెలియజేశారు. అధ్యక్షుడు పుతిన్ కు, ప్రధానమంత్రి మోదీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, భారతదేశానికి సకాలంలో, రష్యా అందిస్తున్న మద్దతు మన ఇరుదేశాల నిరంతర భాగస్వామ్యానికి ప్రతీక అని అభివర్ణించారు.

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఈ మహమ్మారి పై పోరాటానికి, తమ దేశాల మధ్య కొనసాగుతున్న సహకారాన్ని ఇరువురు నాయకులు గుర్తించారు. భారతదేశంలో స్పుత్నిక్-వి టీకాను అత్యవసరంగా ఉపయోగించటానికి ఆమోదించడాన్ని, అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. భారతదేశం, రష్యాతో పాటు ఇతర దేశాల్లో ఉపయోగం కోసం రష్యాకు చెందిన ఈ టీకా ను భారతదేశంలో తయారు చేయడం జరుగుతుందని, ఇరువురు నాయకులు పేర్కొన్నారు.

ఇరుదేశాల మధ్య నెలకొన్న ప్రత్యేకమైన, విశేష భాగస్వామ్య స్ఫూర్తితో వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి ఇరువురు నాయకులు ప్రాముఖ్యాన్ని ఇచ్చారు. భారతదేశం యొక్క గగన్ యాన్ కార్యక్రమానికి రష్యా నుండి లభించిన మద్దతుతో పాటు, నలుగురు గగన్ యాన్ వ్యోమగాములకు, రష్యా శిక్షణ పూర్తి చేసినందుకు ప్రధానమంత్రి మోదీ ప్రశంసలు తెలిపారు.

హైడ్రోజన్ ఆర్థిక వ్యవస్థతో సహా పునరుత్పాదక ఇంధన రంగంలో సహకారాన్ని పెంచే అవకాశాన్ని నాయకులు గుర్తించారు.

రెండు దేశాలకు చెందిన విదేశీ వ్యవహారాలూ, రక్షణ శాఖల మంత్రులతో కూడిన మంత్రుల స్థాయి నూతన 2 + 2 సంభాషణను ఏర్పాటు చేయాలని నాయకులు నిర్ణయించారు.

2019 సెప్టెంబర్ లో వ్లాడివోస్టాక్‌లో జరిగిన చివరి సదస్సులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలను ఇరువురు నాయకులు గుర్తు చేసుకున్నారు. ద్వైపాక్షిక సదస్సు కోసం ఈ ఏడాది చివర్లో అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన కోసం ఎదురు చూస్తున్నట్లు ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, వారి వ్యక్తిగత మరియు నమ్మకమైన సంభాషణను కొనసాగించడానికి ఇది ఒక అవకాశాన్ని కల్పిస్తుంది. భారతదేశం అధ్యక్షతన 2021 లో జరిగే, బ్రిక్స్ సమావేశం విజయవంతమవుతుందని, రష్యా ప్రధానమంత్రి పుతిన్ హామీ ఇచ్చారు. ద్వైపాక్షిక మరియు అంతర్జాతీయ సమస్యల పై మరింత సన్నిహితంగా ఉండటానికి ఇరువురు నాయకులు అంగీకరించారు.

సులభంగా తీసుకుపోదగ్గ 1 లక్ష ఆక్సీజన్ కాన్ సెన్ ట్రేటర్స్ ను పిఎమ్ కేర్స్ ఫండ్ ను ఉపయోగించి సేకరించడం జరుగుతుంది

హైదరాబాద్ , ఏప్రిల్ 29:సులభంగా తీసుకుపోదగ్గ 1 లక్ష ఆక్సీజన్ కాన్ సెన్ ట్రేటర్స్ ను పిఎమ్ కేర్స్ ఫండ్ ను ఉపయోగించి సేకరించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అనుమతి ని ఇచ్చారు.

కోవిడ్ నిర్వహణ కు గాను లిక్విడ్ మెడికల్ ఆక్సీజన్ (ఎల్ఎమ్ఒ) సరఫరా ను మెరుగుపరచడానికి అవసరమైన చర్యల ను గురించి చర్చించడం కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశం లో ఈ నిర్ణయాన్ని తీసుకోవడమైంది. ఈ ఆక్సీజన్ కాన్ సెన్ ట్రేటర్స్ ను వీలయినంత త్వరగా సేకరించాలి, వాటి ని కేసు ల భారం అధికంగా ఉన్న రాష్ట్రాల కు అందజేయాలి అని ప్రధాన మంత్రి ఆదేశించారు.

పిఎమ్ కేర్స్ ఫండ్ నుంచి ఇంతకు ముందు అనుమతించిన 713 పిఎస్ఎ ప్లాంటుల కు తోడు, 500 కొత్త ప్రెశర్ స్వింగ్ అడ్ సార్ప్ శన్ (పిఎస్ఎ) ఆక్సీజన్ ప్లాంటుల ను పిఎమ్ కేర్స్ ఫండ్ ద్వారా మంజూరు చేయడమైంది.

పిఎస్ఎ ప్లాంటు లు జిల్లా ప్రధాన కేంద్రాలలోని ఆసుపత్రుల లో, రెండో శ్రేణి నగరాల లోని వైద్యశాలల్లో లిక్విడ్ మెడికల్ ఆక్సీజన్ సరఫరా ను పెంచుతాయి. ఈ 500 పిఎస్ఎ ప్లాంటుల ను డిఆర్ డిఒ, సిఎస్ఐఆర్ అభివృద్ధిపరచిన సాంకేతిక విజ్ఞానాన్ని దేశీయ తయారీదారు సంస్థ లకు బదలాయించడం ద్వారా నెలకొల్పడం జరుగుతుంది.

పిఎస్ఎ ప్లాంటుల ను నెలకొల్పడం, సులభం గా తీసుకుపోదగ్గ 1 లక్ష ఆక్సీజన్ కాన్ సెన్ ట్రేటర్స్ ను సేకరించడం డిమాండ్ క్లస్టర్ ల సమీపం లో ప్రాణవాయువు సరఫరా ను ఎంతగానో పెంచుతాయి; అక్కడి నుంచి ప్రాణ వాయువు ను ప్లాంటు ల నుంచి దవాఖానాల కు చేరవేయడం లో ప్రస్తుతం లాజిస్టిక్స్ పరంగా ఎదురవుతున్న సవాళ్ల ను పరిష్కరించడానికి వీలవుతుంది.

రోజుకు 50 మెట్రిక్ టన్నుల మెడికల్ ఆక్సిజన్‌ను కోవిడ్ పేషెంట్లకు సరఫరా చేయనున్న ఎరువుల కర్మాగారాలు.

హైదరాబాద్ , ఏప్రిల్ 29:ప్రభుత్వ, ప్రైవేటు, సహకార రంగ ఎరువుల కర్మాగారాలలో ఆక్సిజన్ ఉత్పత్తి అవకాశాలను పరిశీలించేందుకు ఉద్దేశించిన సమావేశానికి కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి శ్రీ మన్‌సుఖ్ మాండవీయ అధ్యక్షత వహించారు.

ప్రస్తుత కరోనా మహమ్మారి కాలంలో తమ ప్లాంట్లలో వైద్య అవసరాలకు వినియోగించే ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి దానిని ఆస్పత్రులకు సరఫరా చేయడం ద్వారా సమాజానికి సహాయం చేయాల్సిందిగా ఎరువుల కర్మాగారాలకు పిలుపునిచ్చారు. ఎరువుల కర్మాగారాలు మంత్రి సూచనను స్వాగతించాయి.దేశంలో కోవిడ్ మహమ్మారిపై భారత ప్రభుత్వం సాగిస్తున్న పోరాటంతో చేతులు కలిపేందుకు ఎరువుల కర్మాగారాలు వెంటనే ఆసక్తి వ్యక్తం చేశాయి.

ఇఫ్కో సంస్థ గుజరాత్‌లోని కలోల్ యూనిట్‌లో గంటకు 200 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంగల మెడికల్ ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే ప్లాంటును ఏర్పాటు చేస్తున్నది. దీనితో ఈ సంస్థ మొత్తం ఉత్పత్తి సామర్థ్యం రోజుకు 33,000 క్యూబిక్ మీటర్లు అవుతుంది.జిఎస్ఎఫ్‌సి తమ ప్లాంట్లకు స్వల్ప మార్పులు చేసి లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేయడం మొదలు పెట్టింది.జిఎన్ఎఫ్‌సి ఎయిర్ సెపరేషన్ యూనిట్ ను ప్రారంభించిన తర్వాత వైద్య అవసరాలనిమిత్తం లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేయడం ప్రారంభించింది..జిఎస్ఎఫ్‌సి, జిఎన్ఎఫ్‌సి లు ఇప్పటికే తమ ఆక్సిజన్ తయారీ ఉత్పత్తి సామర్థ్యాలను పెంచే ప్రక్రియను ప్రారంభించాయి.ఇతర ఎరువుల కర్మాగారాలు దేశంలోని ఎంపిక చేసిన ప్రాంతాలు,ఆస్పత్రులలో సిఎస్ ఆర్ నిధులతో ఆస్పత్రులు, ప్లాంటులలో మెడికల్ ప్లాంటులను ఏర్పాటు చేయనున్నాయి.మొత్తంమీద రోజుకు సుమారు 50 మెట్రిక్‌టన్నుల మెడికల్ ఆక్సిజన్‌ను ఎరువుల కర్మాగారాలు కోవిడ్ పేషెంట్లకు అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఈ చర్యలు దేశంలో మెడికల్ ఆక్సిజన్ సరఫరాను రానున్న రోజులలో పెంచనున్నాయి.

రేపటితో ముగియనున్న నైట్ కర్ఫ్యూ..నెక్ట్ ఏంటీ..?

హైదరాబాద్ , ఏప్రిల్ 29:తెలంగాణలో కరోనా పరిస్థితులపై విచారణ జరిపిన హైకోర్టు..రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ తీరుపై హైకోర్టు అభ్యంతరాలు వ్యక్తం చేసింది. రేపటితో రాత్రిపూట కర్ఫ్యూ ముగుస్తుందని, అనంతరం తీసుకోబోతున్న చర్యలేంటని కోర్టు ప్రశ్నించింది. పరిస్థితిని సమీక్షించి రేపు నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం సమాధానమివ్వడంతో దీనిపై కోర్టు మండిపడింది. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం ఏంటని నిలదీసింది. కర్ఫ్యూ వంటి విషయాలను కనీసం ఒకరోజు ముందు చెబితే వచ్చే నష్టమేంటని ప్రశ్నించింది. దీంతో ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి మధ్యాహ్నంలోగా వివరాలు చెబుతామని ఏజీ కోర్టుకు తెలిపారు.

కొవిడ్‌పై పోరాటానికి దిల్లీ కంటైన్‌మెంట్ ప్రాంతంలో ఆసుపత్రి వసతులను పెంచుతున్న భారత సైన్యం

హైదరాబాద్ , ఏప్రిల్ 29:దేశానికి నిస్వార్థ సేవ చేస్తున్న భారత సైన్యం, కొవిడ్‌పై పోరాటంలోనూ అదే నిబద్ధత చాటుతోంది. వృద్ధులు, వారిపై ఆధారపడినవారికి విస్తృత వైద్య సాయం అందించడానికి, యుద్ధ ప్రాతిపదికన అనేక ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో కొవిడ్ సౌకర్యాలను ఏర్పాటు చేసింది. పూర్తి కొవిడ్ ఆసుపత్రిగా మార్చిన 'బేస్ హాస్పిటల్ దిల్లీ కంటోన్మెంట్' (బీహెచ్‌డీసీ)లోనూ అలాంటి ఏర్పాట్లే చేసింది. అక్కడికి వచ్చే రోగులందరికీ అత్యవసర చికిత్స అందించేందుకు సంపూర్ణ వసతులు అందుబాటులో ఉంచింది.కరోనా రెండో దశ ప్రారంభంలో, బేస్ హాస్పిటల్‌లో 340 పడకలు ఏర్పాటు చేశారు. ఇందులో 250 ఆక్సిజన్ పడకలు. కొవిడ్ కేసుల్లో అనూహ్య పెరుగుదల కారణంగా అదనపు అవసరాల కోసం దీనిని ఏర్పాటు చేశారు. ఇక్కడ పడకలన్నీ నిండిపోగా, పడకలు ఖాళీ అయ్యేవరకు ఎదురు చూస్తామని అంగీకరించిన అదనపు రోగులకు ట్రామా కేంద్రంలో చికిత్సలు అందిస్తున్నారు. శుక్రవారం నాటికి 450 ఆక్సిజన్ పడకలు సహా 650 పడకలు సిద్ధం చేసేందుకు పనులు జరుగుతున్నాయి. గురువారం నాటికి ఐసీయూ పడకలను కూడా 12 నుంచి 35కు పెంచుతారు. జూన్ రెండో వారానికల్లా ఆసుపత్రి సామర్థ్యాన్ని 900 ఆక్సిజన్ పడకలకు విస్తరించేలా రెండో దశ విస్తరణ చేపడతారు.సమర్థవంతమైన రోగుల నిర్వహణ కోసం వైద్య నిపుణుల బృందం ఆధ్వర్యంలో కొత్త 'కొవిడ్ ఓపీడీ' 24 గంటలూ పని చేస్తోంది.

నిజాయితీ ఉన్న చోటనే నమ్మకం తిష్ట వేస్తుంది..!

(30 ఏప్రిల్ 'జాతీయ నిజాయితీ దినం' సందర్భంగా)

ఆకర్షణీయమైన వ్యక్తిత్వ ముఖ్య లక్షణాలుగా నీతి నిజాయితీ, కరుణ, సానుభూతి-సహానుభూతి, కృతజ్ఞతాభావం, వినయ సంపన్నత, ఓపిక, సహనశీలత, స్వీయ అవగాహన, సమస్యలను అధిగమించే సామర్థ్యం, సానుకూల దృక్పథం, విజ్ఞాన వివేకాలు, నిగ్రహం, నిస్వార్థత, ధైర్య సాహసాలు, నాయకత్వ లక్షణాలు, అంకితభావం, ఆత్మ విశ్వాసం మె?దలగునవి ప్రముఖంగా పేర్కొనబడినవి. వ్యక్తిగత జీవితంలో నిజాయితీకి అధిక ప్రాధాన్యత ఉన్నందున ప్రతి ఏటా ప్రపంచదేశాలు, ముఖ్యంగా అమెరికాలో 30 ఏప్రిల్ రోజున 'జాతీయ నిజాయితీ దినం (నేషనల్ హానెస్టీ డే)' పాటించుట జరుగుతున్నది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో నీతి నిజాయితీకి అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 'ది బుక్ ఆఫ్ లైస్' రచయిత యం. హిర్స్ గోంబర్గ్ చొరవతో 30 ఏప్రిల్ 1789న నిర్వహించిన జార్జ్ వాషింగ్టన్ ప్రథమ వార్షికోత్సవానికి గుర్తుగా 30 ఏప్రిల్‌న 'జాతీయ నిజాయితీ దినం' జరుపుకొనుట ఆనవాయితీ అయ్యింది. మానసిక శారీరక ఆరోగ్య ప్రదాత నిజాయితీ మాత్రమే అని నమ్ముదాం. ఒక అబద్ధాన్ని కప్పివుంచడానికి వంద అబద్ధాలు ఆడాల్సి వస్తుంది. దీనితో మానసిక ఒత్తిడి/ఆందోళన పెరిగి నిద్ర దూరం అవుతుంది. నిజాయితీ జీవితాంతం మనల్ని కాపాడే రక్షణ కవచంలా ఉంటుంది. నిజాయితీ అనేది కనబడే వస్తువు కాదు, అంతరంగంలో దాగి ఉంటూ, మన ప్రవర్తన ద్వారా బయట పడుతుంది. రాజకీయ నాయకుల్లో నీతి నిజాయితీ కొరవడితే అవినీతి, కుంభకోణాలు, అశ్రితపక్షపాతాలు, అబద్ధాలాడటం లాంటివి బయట పడతాయి. దాపరికం లేకుండా, సూటిగా, నిష్కపటంగా, సత్య ధర్మాలతో జీవితాలను సుసంపన్నం చేసుకోవాలనే ప్రచారాన్ని ఈ వేదికగా నిర్వహిస్తారు. ఒక పొరపాటును సత్వరమే సవరించు కోవడానికి మనకు అందుబాటులో ఉన్న ఆయుధమే నిజాయితీ అని గుర్తించు కోవాలి. వ్యక్తిగతంగా మరియు వృత్తిపరంగా మానవ సంబంధాలను నిర్ణయించే గుణం నిజాయితీ మాత్రమే. జాతీయ నిజాయితీ దినం రోజున ప్రతి ఒక్కరు తాము చేసిన పొరపాట్లు/తప్పులను మనస్ఫూర్తిగా అంగీకరించన, సన్మార్గంలో పయనించేందుకు ఉద్యుక్తులు కావాలి. జాతీయ నిజాయితీ దినం రోజున నిజాయితీగా ఉండే ప్రయత్నం చేయడం మరియు ఆ సద్గుణంలోని మాధుర్యాన్ని రుచి చూడడం మంచిది. మనం చేసే మంచి చెడులు, నీతి నిజాయితీ పనులు ముందుగా మనకు మాత్రమే పూర్తిగా తెలుస్తాయి. నిజాయితీని నమ్మిన వారు విలక్షణంగా గుర్తింపు పొందుతారు. నిజాయితీపరులు సమాజంలో అందరినీ సులభంగా ఆకర్షిస్తారు. మానవ సంబంధాలు పటిష్ట పడడానికి నిజాయితీ గుణమే దివ్య వెలుగుగా నిలుస్తుంది. నిజాయితీకి సమాజం పట్టం కట్టాలంటే ముందుగా నేను నిజాయితీపరున్ని కావాలి. అబద్ధాలను ఆశ్రయించిన వారు అనతి కాలంలోనే అంతం అవుతారు. నాయకులు నిజాయితీపరులు అయితే సమాజమంతా సన్మార్గంలో నడుస్తుంది. నిజాయితీ కొరవడిన నాయకుల మానసిక స్థితి అధమ స్థాయిలో పడిపోతుంది. అబద్ధాలు/అవినీతి కార్యాలను నమ్మేవారి మనసు చెదలు పట్టి క్రమంగా క్షీణిస్తుంది.

వివేకమనే పుస్తకంలో ప్రథమ పాఠం 'నిజాయితీ' అవుతుంది. నిజాయితీపరులు ఆరోగ్యంగా మరియు స్వచ్ఛమైన నవ్వులతో వర్ధిల్లుతారు. నిజాయితీని సదా పాటించటానికి ప్రయత్నం చేయాలి. కొన్ని సందర్భాల్లో నిజాయితీ ప్రదర్శన కొందరి మనసులను నొప్పించడ ప్రమాదం కూడా ఉంటుంది. నమ్మకం పెరగడానికి నిజాయితీ సహకరిస్తుందని మరువరాదు. బంధుమిత్రుల మనసు గెలవడానికి నిజాయితీ దోహదపడుతుంది. నిజాయితీపరుడు మరో నిజాయితీపరున్ని మాత్రమే ఆకర్షిస్తాడు. ప్రాణ స్నేహితులను దగ్గరకు చేర్చే లక్షణం నిజాయితీకి ఉంటుంది. నిజాయితీ ఉన్న చోట నమ్మకం తిష్టవేస్తుంది. నిజాయితీపరుల ప్రవర్తన వల్ల శత్రువులు కూడా పెరగవచ్చు. నిజం పలకడం కన్న దాయడానికి ధైర్యం ఎక్కువ కావాలి. అబద్ధాల జీవితానికి స్వస్తి పలకడానికి నిజాయితీ నీడను ఆశ్రయించాలి. చిన్నతనం నుంచే నిజాయితీ గుణాన్ని అలవర్చడం జరగాలి. నిజాయితీ నీడన దయ, క్రమశిక్షణ, సత్య పాలన, నైతికత లాంటి గుణాలు తిష్టవేస్తాయి. నిజాయితీ లోపించినపుడు దొంగతనం, లోభితనం, అపనమ్మకం, పిసినారితనం, మేసగించే లక్షణం, అబద్ధాలాడటం లాంటి అమానవీయ అవలక్షణాలు రాజ్యవేలుతాయి. సరళ జీవన (సింప్లిసిటీ) విధానానికి పునాది నిజాయితీ మాత్రమే. నిజాయితీపరుల సమాజం సస్యశ్యామలంగా, పచ్చని సంసారాలతో, నిత్య చిరునవ్వుల పంటలతో రామరాజ్యంలా వర్ధిల్లుతుంది. మనందరం నిజాయితీని అంతరంగ ఆభరణంగా ధరించి ప్రకాశవంతమైన వ్యక్తిత్వంతో జీవనయానాన్ని సాగిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కరోనా వైరస్ నియంత్రణ చర్యలపై అన్నివర్గాల ప్రజలకు

అవగాహన కల్పిస్తున్న కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు

కరీంనగర్. ఏప్రిల్ 29:(నేటినిజం ప్రతినిధి):కరోనా వైరస్‌వ్యాప్తి ఉధృతిపై అన్నివర్గాల ప్రజలకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు చేపడుతున్న ఈ చర్యలతో ప్రజలు నియంత్రణ చర్యలు పాటించేదిశగా ముందుకుసాగుతూ జాగ్రత్తలు పాటిస్తున్నారు. పోలీసులు ఎక్కువమంది జమకూడిఉండే ప్రాంతాలను ప్రధానంగా ఎంచుకుని అవగాహన కల్పిస్తున్నారు. వివిధ రకాల గస్తీలు నిర్వహించే పోలీసులు తమకు మాస్క్‌లు ధరించకుండా కనిపించే ప్రజలకు ఉచితంగా మాస్క్‌లను అందజేయడంతోపాటు తరచూ చేతులను శుభ్రంగా ఉంచుకోవడం కోసం శానిటైజర్లు, సబ్బులను వినియోగించాలని సూచిస్తున్నారు. ముందుజాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎదురయ్యే పరిణామాలను కూడా వివరిస్తుండటంతో ప్రజల్లో అవగాహన పెంపొందుతోంది.

నియమనిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు

మొదటిదఫా కరోనా విభృభించిన సందర్భంలో కమిషనరేట్‌లోని పోలీసులు అందించిన సేవలు విదితమే. ప్రస్తుతం ప్రభుత్వం రాత్రికర్ఫ్యూతోపాటు, వైరస్‌వ్యాప్తి నియంత్రణకోసం పలు ఉత్తర్వులను వెలువరిస్తూ వాటిని అమలు చేయాలని పోలీసులతోపాటు వివిధ ప్రభుత్వశాఖలకు చెందిన అధికారులను ఆదేశించిన విషయం విదితమే. ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బయట సంచరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పోలీస్‌శాఖ సిద్ధమైంది. వ్యాపార,వాణిజ్య సముదాయాలకు చెందిన యజమానులు నియమనిబంధనలు పాటించకపోయి నట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. రాత్రిపూట కొనసాగిస్తున్న కర్ఫ్యూనకు అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి సహకరిస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న వాక్సిన్ వేసుకునేందుకు వివిధ రకాల అపోహలతో భయాందోళన చెందుతున్న ప్రజలు తమకున్న అనారోగ్య పరిస్థితులను డాక్టర్లకు వివరించి, వారి సూచనల మేరకు వాక్సిన్ వేయించుకోవాలని సూచిస్తున్నారు. వాక్సిన్ వేయించుకోవడం ద్వారా వైరస్‌బారిన పడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. జనసమూహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవసరమైతే రెండు మాస్క్‌లను వినియోగించాలని చెబుతున్నారు.

ఎక్కువ జనసమూహం ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలి

ఎక్కువ జనసమూహం ఉండే ప్రాంతాలకు ప్రజలు దూరంగా ఉండాలని పోలీసులు తెలియజేస్తున్నారు. శుభ, అశుభ కార్యాలయాలకు పరిమిత సంఖ్యలో అవసరమైతేనే వెళ్ళాలని, జనసమూహం ఎక్కువగా ఉండే ప్రాంతాల వద్దనే ఈ వైరస్ నోకే ప్రమాదం ఉందని తెలియజేస్తున్నారు. రోడ్లపై ఎక్కడైన జనసమూహం ఉన్నట్లయితే వారిని చెదరగొడుతున్నారు. విద్యాధికులు, మేధావులు, వివిధ రకాలకు చెందిన మత పెద్దలు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరుతున్నారు. వైరస్ ఉధృతి తరుణంలో ఇతరులను ఇళ్ళలోకి ఆహ్వానించకపోవడంతోపాటు, అవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదు. చిన్నపిల్లల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. స్వీయనియంత్రణ చర్యల ద్వారానే నియంత్రించవచ్చనే విషయాన్ని అన్నివర్గాల ప్రజలు గుర్తించాలని కోరుతున్నారు.

వ్యవసాయ పర్యావరణ వ్యవస్థలోని భాగస్వాముల సమష్టి శక్తిని ఏకతాటిపైకి తెస్తున్న వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి

హైదరాబాద్ , ఏప్రిల్ 29:వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధికి రూ.8,216 కోట్ల విలువైన 8,665 దరఖాస్తులు అందిన నేపథ్యంలో ఈ నిధి రూ.8,000 కోట్ల మైలురాయిని అధిగమించింది. ఇందులో అత్యధిక వాటా (58 శాతం) ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘా (పీఏసీఎస్)లదే కాగా, వ్యవసాయ పారిశ్రామికవేత్తల వాటా (24శాతం) వ్యక్తిగత రైతుల వాటా (13 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. విస్తృతస్థాయి ప్రాజెక్టుల కోసం వచ్చిన ఈ పెట్టుబడులు దేశవ్యాప్తంగా రైతులకు అమూల్య ప్రయోజనాలను సమకూరుస్తాయి. దరఖాస్తుల సంఖ్యరీత్యా ఆంధ్రప్రదేశ్ (2,125) మధ్యప్రదేశ్ (1,830), ఉత్తర ప్రదేశ్ (1,255), కర్ణాటక (1,071), రాజస్థాన్ (613) తొలి 5 స్థానాల్లో నిలిచాయి. ఇక ఈ రాష్ట్రాల్లో నాలుగు తమ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల శక్తిని చాలావరకూ సద్వినియోగం చేసుకుంటున్నాయి. ఒక్క మధ్యప్రదేశ్ రాష్ట్రం మాత్రం అధికశాతం దరఖాస్తులను 'పీఏసీఎస్'లతో నిమిత్తం లేకుండా సమర్పించింది. మొత్తంమీద వ్యవసాయ పర్యావరణ వ్యవస్థలోని భాగస్వాములందరి సమష్టి శక్తిని వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి ఏకతాటిపైకి తెస్తోంది. క్షేత్రస్థాయిలో పెట్టుబడులను వేగవంతం చేసేందుకు కేంద్ర వ్యవసాయ సహకార-రైతు సంక్షేమ శాఖ అనేక వినూత్న చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇఫ్కో, హాఫెడ్, నాఫెడ్ తదితరాలుసహా 150కిపైగా రైతు ఉత్పత్తిదారు సంస్థలు, జీవనోపాధి సంస్థలను ప్రత్యక్షంగా భాగస్వాములను చేసింది. సీఐఐ, ఫిక్కి మద్దతుతో 90కిపైగా వ్యవసాయ వ్యాపార భాగస్వాములు పాల్గొనగా, వ్యవసాయ వాణిజ్య సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో ఆర్య సీఎంఏ, మహింద్ర అగ్రి, టాటా కన్స్యూమర్, ఇఫ్కో, ఎస్సార్స్ క్రాపింగ్ సొల్యూషన్స్ తదితర కీలక సంస్థలు ప్రదర్శనలిచ్చాయి. ఈ మేరకు 'ఏఐఎఫ్' కింద రైతుల, రైతుసంఘాల, స్థానిక ఔత్సాహిక పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో తాము పోషించబోయే పాత్రను విశదం చేశాయి.ఆయా రాష్ట్రాల్లో ప్రగతిని కేంద్ర వ్యవసాయ శాఖ క్రమబద్ధంగా సమీక్షిస్తూ, పరస్పర అనుభవాల స్వీకరణను ప్రోత్సహిస్తోంది. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల నుంచి 190కిపైగా శాఖలు, సంస్థలు పాల్గొనగా రాష్ట్రాల స్థాయి సదస్సును కూడా నిర్వహించింది. ఈ సందర్భంగా 'పీఏసీఎస్'ల నేతృత్వంలోని తన నమూనాను ప్రదర్శించగా, మధ్యప్రదేశ్ తన స్థానిక ఔత్సాహిక పారిశ్రామికవేత్తల శక్తిని ప్రదర్శించింది. దీంతోపాటు రాష్ట్రాలు పెద్ద సంఖ్యలో రైతులు, స్థానిక పారిశ్రామికవేత్తలతో భాగస్వామ్యానికి సిద్ధమయ్యాయి.ఈ చొరవతో మొత్తంమీద దరఖాస్తుల సంఖ్య పెరగడంతోపాటు రకరకాల వినూత్న మౌలిక వసతులు... సంప్రదాయ అద్దె కేంద్రాలు, వ్యవసాయ యంత్రాల బ్యాంకులు (రూ.25 కోట్ల విలువైన 130 దరఖాస్తులు) వంటివాటిపై ఆసక్తి వ్యక్తమైంది. అలాగే అత్యాధునిక-కచ్చితమైన ఉత్పాదకల వినియోగం (రూ.1,300 కోట్ల విలువైన 200 దరఖాస్తులు)పైనా ఆసక్తి వ్యక్తమైంది. ఈ విధంగా సరికొత్త భాగస్వామ్య నమూనాలతో రైతులను, వ్యవసాయ వాణిజ్య సంస్థలను ఏఐఎఫ్ చేరువ చేసింది. తద్వారా పొలం వద్దనే కార్యకలాపాలకు వీలుగా కూడలి-శాఖల తరహా వ్యవస్థ సృష్టికి మార్గం సుగమం చేసింది. మరోవైపు కొత్త పద్ధతుల అనువర్తనం, అనుసరణ దిశగా వ్యవసాయ వాణిజ్య సంస్థలు ఏఐఎఫ్ సహా సరికొత్త వ్యవసాయ-సాంకేతిక అంశాలపై రైతు ఉత్పత్తిదారు సంస్థలకు అవగాహన పెంచుతున్నాయి. ఇక ఈ పథకం కోసం ప్టబిబిజూబ://జీణబతీతినిటతీజీ.టజీఇ.ణనీల.తిని పేరిట ఒక పోర్టల్ ఏర్పాటు చేయబడింది. దీనిద్వారా దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను సమర్పించడంతోపాటు భాగస్వాములందరూ తమ దరఖాస్తుల నిరంతర ప్రగతిని కూడా పర్యవేక్షించవచ్చు.వ్యవసాయ వాణిజ్య సంస్థలు, రైతులను ఒక వేదికపైకి చేర్చడంతోపాటు రాష్ట్రాల మధ్య అనుభవాల పరస్పర స్వీకరణ వంటి సముచిత చర్యలతో ఏఐఎఫ్ వేగం పుంజుకుంటోంది. అదే సమయంలో ప్రపంచ స్థాయి వ్యవసాయ మౌలిక వసతుల నిర్మాణంలో అంతర్జాతీయ ప్రమాణాల అనుసరణ దిశగా ముందడుగు వేస్తోంది. మొత్తంమీద దేశంలో వ్యవసాయ మౌలిక వసతుల ముఖచిత్రాన్ని పూర్తిగా రూపాంతరీకరణ చేయగల శక్తిసామర్థ్యాలు 'ఏఐఎఫ్'కు ఉన్నాయడంలో సందేహం లేదు.

వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి గురించి...

వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (ఏఐఎఫ్) అన్నది- పంటకోత అనంతర నిర్వహణ మౌలిక వసతులతోపాటు సామూహిక వ్యవసాయ ఆస్తులకు సంబంధించిన ఆచరణ సాధ్యమైన పథకాలలో పెట్టుబడులకు వడ్డీ రాయితీ-రుణహామీలతో దీర్ఘకాలిక రుణ సదుపాయం కల్పించే వ్యవస్థ. ఈ పథకం 2020 ఆర్థిక సంవత్సరం నుంచి 2029 దాకా (పదేళ్లపాటు) కొనసాగుతుంది. దీనికింద బ్యాంకులు, ఆర్థిక సహాయ సంస్థలు రూ.లక్ష కోట్ల మేర రుణాల రూపంలో అందజేస్తాయి. దీనిపై వడ్డీలో ఏడాదికి 3 శాతం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంగా అందుతుంది. దీంతోపాటు 'సీజీటీఎంఎస్ఈ' కింద రూ.2కోట్ల వరకూ రుణాలకు హామీ ఉంటుంది. ఇందుకు అర్హులైన లబ్ధిదారులలో రైతులు, రైతు ఉత్పత్తిదారు సంస్థలు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, సహకార మార్కెటింగ్ సంస్థలు, స్వయంసహాయ సంఘాలు, సంయుక్త బాధ్యతగల బృందాలు (జేఎల్ జీ), బహుళార్థ సహకార సంఘాలు, వ్

చేతి, కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం..

హైదరాబాద్ , ఏప్రిల్ 29:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతి, కుల వృత్తులను ప్రోత్సహించి ఆర్థిక ప్యాకేజీలు, పథకాలు అమలు జరుపుతుందని ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని సెలూన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో చేతివృత్తిదారులు, కుల వృత్తిదారులకు అండగా నిలుస్తున్నారన్నారు. ఇటీవల నాయిబ్రాహ్మణుల కులవృత్తి క్షౌరశాలలకు ఉచితంగా విద్యుత్ అందించడం హర్షనీయమన్నారు. అదే విధంగా రకులకు ఉచిత విద్యుత్, గొల్ల కురుమలకు గోర్రెల పం పిణీ, గంతపుత్రులకు చెపల పం పిణీ ఇలా అనేక కుల వృత్తుల వారిని ఆదుకున్న ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి వృత్తికి ప్యాకేజిలు, పథకాలు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణలో అన్ని కులవృత్తులకు పథకాలు ప్రకటించి అమలు జరుపుతున్నారని ఆయన చెప్పారు. కరోనా వచ్చిన తర్వాత కులవృత్తులు, చేతి వృత్తులు పనులు సాగడం లేదని, అందుకు ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు ముఠా జయసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల వాహనాలు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్చే సమయంలో రీరిజిస్ట్రేషన్ నిబంధనలు సరళం

సొంత వాహనాలను ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మారిన సమయంలో తరలించుకుపోయే వారికి రీ రిజిస్ట్రేషన్ నిబంధనలను రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ సరళం చేసింది. వాహన రిజిస్ట్రేషన్ కు పలు పౌర సహాయక చర్యలు, ఐటి ఆధారిత సొల్యూషన్లు తీసుకుంటున్నసేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. వాస్తవానికి ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి నివాసం మారినప్పుడు వాహనానికి సంబంధిత రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేయించడం తప్పనిసరి అనే అంశం ఇప్పటికీ ప్రజల దృష్టిని ఆకర్షించకపోవడం ప్రధానంగా గుర్తుంచుకోవాలి.

సాధారణంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు బదిలీ అయినప్పుడు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి నివాసం మార్చుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో ఉద్యోగుల మనసుల్లో అస్థిరత ఏర్పడుతుంది. మోటారు వాహనాల చట్టం, 1988 సెక్షన్ 47 ప్రకారం ఎవరైనా వాహన యజమాని కొత్త రాష్ట్రానికి తరలివెళ్లిన సమయంలో అంతకు ముందు నివాసం ఉన్నరాష్ట్రం ఇచ్చిన రిజిస్ట్రేషన్ నంబర్ ను 12 నెలల వరకు కొనసాగించుకోవచ్చు. ఆ 12 నెలల కాల వ్యవధిలోగా మారిన రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ అధికారి వద్ద వాహనాన్ని రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది.

ప్రయాణికుల వాహనాల యూజర్లు వాహన రీ రిజిస్ట్రేషన్ విషయంలో ఈ దిగువ అంశాలు గుర్తుంచుకోవాలి...

(తి) మారిన రాష్ట్రంలో కొత్త రిజిస్ట్రేషన్ నంబర్ పొందడం కోసం వాహనం అంతకు ముందు రిజిస్టర్ అయిన రాష్ట్రం నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందాలి.

(తితి) వాహనానికి చెల్లించిన రోడ్ టాక్స్ ను ప్రో రాటా ప్రాతిపదికన (కొత్త రాష్ట్రానికని ఇవ్వవలసిన వాటా) చెల్లించిన తర్వాత కొత్త రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయిస్తారు.(తితితి) ప్రోరాటా ప్రాతిపదికన రోడ్ టాక్స్ వాపసు చేయాలని కోరుతూ అంతకు ముందు వాహనం రిజిస్టర్ చేయించిన రాష్ట్రానికి అందించిన దరఖాస్తుప్రోరాటా ప్రాతిపదికన అంతకు ముందు చెల్లించిన రోడ్ టాక్స్ లో మిగిలిన మొత్తాన్ని వాపసు పొందే ప్రక్రియ అత్యంత సంక్లిష్టంగా ఉంటుంది, ఒక రాష్ట్రానికి, మరో రాష్ట్రానికి మధ్యన నిబంధనల్లో తేడాలుంటాయి.ఈ నేపథ్యంలో రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ వాహన రిజిస్ట్రేషన్ కు కొత్త విధానం అమలులోకి తేవాలని భావిస్తోంది. ఈ విధానంలో కేటాయింపు "ఇన్" సీరీస్ లో ఉంటుంది. దీన్ని ప్రయోగాత్మక ప్రాతిపదికన అమలుపరుస్తారు. రక్షణ రంగ సిబ్బంది; ప్రభుత్వ కంపెనీలు/ సంస్థలు; ఐదు లేదా అంతకు పైబడిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించే ప్రయివేటు కంపెనీలకు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఈ "ఇన్ సీరీస్" రిజిస్ట్రేషన్ విధానం అమలుపరుస్తారు. ఈ విధానంలో మోటారు వాహనాల పన్ను ప్రతీ రెండు సంవత్సరాలకు లేదా రెండు గుణకంలో ఆ పైబడిన సంవత్సరాలకు వసూలు చేస్తారు. ఈ స్కీమ్ వల్ల వ్యక్తిగత వాహనాలు దేశంలోని ఏ రాష్ట్రం నుంచైనా మరో రాష్ట్రానికి తరలించుకుపోయే స్వేచ్ఛ లభిస్తుంది.

ఇందుకు సంబంధించిన నిబంధనలకు తుది రూపం ఇచ్చే ముందు మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లో ముసాయిదా నిబంధనలుంచి నోటిఫికేషన్ ఇచ్చిన తేదీ నుంచి 30 రోజుల్లోగా సలహాలు, సూచనలు అందించాలని ప్రజలు/ రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలను కోరారు.

రాష్ట్రాలకు మొత్తం 510 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ ను సరఫరా చేసిన - ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ లు

హైదరాబాద్ , ఏప్రిల్ 29:భారత రైల్వే దేశంలోని వివిధ ప్రాంతాలకు ద్రవ రూప వైద్య ఆక్సిజన్ ను అందించే ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటివరకు మొత్తం 510 మెట్రిక్ టన్నులకు పైగా లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ (ఎల్.ఎం.ఓ.) ను మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలకు సరఫరా చేయడం జరిగింది.

ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ కోసం, హర్యానా ప్రభుత్వం కూడా, రైల్వేలను అభ్యర్థించింది. రూర్కెలా లో ఆక్సిజన్ నింపడానికి గాను, ప్రస్తుతం, ఫరీదాబాద్ నుండి ట్యాంకర్ల ను పంపుతున్నారు. ప్రస్తుతానికి, హర్యానా కోసం ప్రత్యేకంగా, ఐదేసి ట్యాంకర్ల తో, రెండు ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్ లు, నడపాలని యోచిస్తున్నారు.ఈ రోజు తెల్లవారుజామున 64 మెట్రిక్ టన్నులకు పైగా ద్రవ వైద్య ఆక్సిజన్ తో, మధ్యప్రదేశ్ కు, మొదటి ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ చేరుకుంది. జబల్పూర్ (1 ట్యాంకరు); భోపాల్ (2 ట్యాంకర్లు); సాగర్ (3 ట్యాంకర్లు) వంటి మధ్యప్రదేశ్ లోని వివిధ నగరాల్లోని పలు ప్రదేశాలలో ఈ ట్యాంకర్లను అన్‌లోడ్ చేశారు.లక్నో కోసం, ఎల్.ఎం.ఓ. నింపిన మూడు ట్యాంకర్లతో కూడిన నాల్గవ ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్ రైలు, ఈ రోజు లక్నో చేరుకోనుంది. మరో ఖాళీ రేక్ (ఆరవది) లక్నో నుండి బొకారో కు వెళ్ళే దారిలో ఉంది. ఇది ఉత్తర ప్రదేశ్ కు రవాణా చేయడం కోసం ఆక్సిజన్ నింపడానికి మరో ఆక్సిజన్ ట్యాంకర్ ను తీసుకువస్తుంది. ఉత్తరప్రదేశ్ పౌరులకు నిరంతరాయంగా ఆక్సిజన్ అందుబాటులో ఉండే విధంగా, ఉత్తరప్రదేశ్ కు ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ రవాణా కొనసాగుతోంది.ఇంతవరకు, భారత రైల్వే, ఉత్తర ప్రదేశ్ కు 202 మెట్రిక్ టన్నులు; మహారాష్ట్రకు 174 మెట్రిక్ టన్నులు; ఢిల్లీ కి 70 మెట్రిక్ టన్నులు; మధ్య ప్రదేశ్ కు 64 మెట్రిక్ టన్నులు చొప్పున, ఎల్.ఎం.ఓ. ను పంపిణీ చేసింది.

ఇస్లామిక్ మదర్సాలకు ఆర్థిక తోడ్పాటు నందించేందుకు దాతలు ముందుకు రండి

రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 29: (నేటినిజం ప్రతినిధి):ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న ముస్లిం నిరుపేద పిల్లలకు ఉచితంగా హాస్టల్ వసతి తో పాటు ఇస్లామిక్ విద్యను అందించే ఉద్దేశ్యంతో, కరీంనగర్ పట్టణంలో స్థాపించబడిన ఇస్లామిక్ మదర్సాలకు ఆర్థికంగా విరాళాలు అందించి పాటుపడాలని ఫైజే అబ్రార్ మదర్సా ప్రిన్సిపాల్ హాఫీజ్ సయ్యద్ రిజ్వాన్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా రిజ్వాన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విజయవంతంగా ఇస్లామిక్ ధార్మిక పండితుల పర్యవేక్షణలో నడుపబడుతున్నాయని, ఇప్పటివరకు వందల సంఖ్యలో విద్యార్థులు మదర్సాలలో విద్యను అభ్యసించి హాఫిజ్- ఏ- ఖురాన్ లుగా తయారు చేయబడ్డారని చెప్పారు. మదర్సాలలో విద్యార్థులకు విద్య, భోజనంకై, మదర్సా నిర్వహణ ఖర్చులు పూర్తిగా ముస్లిం దాతలు ఇచ్చే విరాళాలపైనే ఆధార పడి ఉన్నాయని, దాన, ధర్మాలకు ప్రతీక అయిన పవిత్ర రమజాన్ మాసంలో దాతలు, బీద విద్యార్థుల కోసం నడుపబడే ఇస్లామిక్ మదర్సాలకు ఆర్థిక సహాయం, విరాళాలు రూపంలో ఇవ్వడానికి ముందుకు రావాలని రిజ్వాన్ కోరారు.

భారతీయ వాయు సేన ద్వారా సాగుతున్న కోవిడ్ సంబంధిత కార్యకలాపాలను సమీక్షించిన ప్రధాన మంత్రి

హైదరాబాద్ , ఏప్రిల్ 29:దేశ వ్యాప్తంగాను, విదేశాల లోను కోవిడ్ కు సంబంధించిన పనుల ను అన్నిటిని శర వేగంగా పూర్తి చేయడం కోసం హబ్ ఎండ్ స్పోక్ మాడల్ లో పనిచేయడానికి వారం రోజుల లో ప్రతి రోజూ ప్రతి క్షణం సిద్ధం గా ఉండవలసిందంటూ ఐఎఎఫ్ లోని యావత్తు హెవీ లిఫ్ట్ ఫ్లీట్ తో పాటు మీడియమ్ లిఫ్ట్ ఫ్లీట్ లో చాలా వరకు యుద్ధవిమానాల సిబ్బంది కి ఆదేశాలను ఇవ్వడమైందని ప్రధాన మంత్రి దృష్టి కి ఎయర్ చీఫ్ మార్శల్ శ్రీ ఆర్.కె.ఎస్. భదౌరియా తీసుకు వచ్చారు. కార్యకలాపాల నిర్వహణ రాత్రింబగళ్లు నిరంతరాయం గా కొనసాగేటట్టు చూడడానికి గాను అన్ని విమానాల సిబ్బంది ని పెంచడమైంది.

ఆక్సీజన్ టాంకర్ లను, ఇతర అత్యవసర సామగ్రి ని చేరవేసే కార్యకలాపాల లో వేగాన్ని, స్థాయి ని, భద్రత ను పెంచవలసిన అవసరం ఉందని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. కోవిడ్ సంబంధి కార్యాల లో తలమునకలైన ఐఎఎఫ్ సిబ్బంది సంక్రమణ బారిన పడకుండా తగిన జాగ్రత చర్యల ను పాటించాలని కూడా ప్రధాన మంత్రి సూచించారు. అలాగే కోవిడ్ సంబంధి కార్యాలన్నిటి లో భద్రత కు పెద్ద పీట వేయాలి అని కూడా ఆయన అన్నారు.

అన్ని ప్రాంతాల ను చుట్టి రావడానికి ఐఎఎఫ్ పెద్ద, మధ్య తరహా యుద్ధ విమాన సముదాయాలను రంగం లోకి దింపుతున్నట్లు ఎయర్ చీఫ్ మార్శల్ శ్రీ ఆర్.కె.ఎస్. భదౌరియా తెలిపారు. కోవిడ్ సంబంధి కార్యకలాపాల లో వివిధ మంత్రిత్వ శాఖలతోను, ఏజెన్సీల తోను శీఘ్రతర సమన్వయాన్ని ఏర్పరచుకోవడం కోసం ఐఎఎఫ్ ప్రత్యేకం గా ఒక కోవిడ్ ఎయర్ సపోర్ట్ సెల్ ను ఏర్పాటు చేసిందని కూడా ఆయన ప్రధాన మంత్రి తో చెప్పారు.

ఐఎఎఫ్ సిబ్బంది ఆరోగ్యం, ఐఎఎఫ్ సిబ్బంది కుటుంబ సభ్యుల ఆరోగ్యం ఎలా ఉందని ప్రధాన మంత్రి అడిగి తెలుసుకొన్నారు. ఐఎఎఫ్ లో దాదాపు గా అందరికీ టీకా మందు రక్షణ ను సమకూర్చడమైందని ఎయర్ చీఫ్ మార్శల్ శ్రీ ఆర్.కె.ఎస్. భదౌరియా చెప్పారు.

ఐఎఎఫ్ పరిధి లోని ఆసుపత్రులు కోవిడ్ సంబంధి సదుపాయాల ను పెంచుకొన్నాయని, అంతే కాకుండా అవి వీలయినన్ని చోట్ల పౌరుల కు కూడాను సేవల ను అందిస్తున్నాయని ఆయన ప్రధాన మంత్రి కి వివరించారు.

పీఎం కేర్స్ నిధులతో మూడు నెలల్లో 500 మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్లను నెలకొల్పనున్నడీఆర్‌డీఓ

హైదరాబాద్ , ఏప్రిల్ 29:దేశంలో ఆక్సీజన్ కొరతను తీర్చడానికి విమానాల్లో ఆక్సిజన్ ఉత్పత్తి చేయడానికి డిఆర్‌డిఓ అభివృద్ధి చేసిన మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ (ఎంఓపి) టెక్నాలజీ ఉపయోగపడనున్నది. ఎలోసిఎ తేజస్ కోసం దీనిని డిఆర్‌డిఓ, డిఫెన్స్ బయో ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రో మెడికల్ లాబొరేటరీ (డెబెల్) అభివృద్ధి చేశాయి. ఈ ప్లాంట్ నిమిషానికి 1,000 లీటర్ల (ఎల్పిఎం) ఆక్సిజన్ ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ వ్యవస్థ 190 మంది రోగులకు 5 ఎల్‌పిఎం రేటుతో ఆక్సిజన్ ను అందించి మరియు రోజుకు 195 సిలిండర్లను ఛార్జ్ చేయగలుగుతుంది. టెక్నాలజీని మెస్సర్స్ టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, బెంగళూరు మరియు మెస్సర్స్ ట్రైడెంట్ న్యూమాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్. కోయంబత్తూర్ లకు అందించడం జరిగింది. ఈ రెండు సంస్థలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఆసుపత్రుల్లో నెలకొల్పడానికి 380 ప్లాంట్లను తయారు చేస్తాయి. సిఎస్ఐఆర్‌కు చెందిన డెహ్రాడూన్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియంతో కలిసి ఈ సంస్థలు 500 ఎల్‌పిఎం సామర్థ్యం గల 120 ప్లాంట్లను ఉత్పత్తి చేస్తాయి.కోవిడ్ - 19 రోగుల చికిత్స కోసం ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు మరియు ఆసుపత్రులలో ఆక్సిజన్ చాలా ముఖ్యమైన క్లినికల్ గ్యాస్ గా అవసరముంటుంది. మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ (ఎంఓపి) టెక్నాలజీ 93ా 3% నిష్పత్తితో ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనిని నేరుగా ఆసుపత్రి పడకలకు సరఫరా చేయవచ్చు లేదా మెడికల్ ఆక్సిజన్ సిలిండర్లను నింపడానికి ఉపయోగించవచ్చును.

ఇది వాతావరణ గాలి నుండి నేరుగా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రెజర్ స్వింగ్ అడ్జార్షన్ (పిఎస్ఎ) టెక్నిక్ మరియు మాలిక్యులర్ జల్లెడ (జియోలైట్) సాంకేతికతను ఉపయోగిస్తుంది.ఇది వాతావరణ గాలి నుంచి నేరుగా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రెజర్ స్వింగ్ అడ్జార్షన్ (పిఎస్ఎ) సాంకేతికతను మరియు మాలిక్యులర్ జల్లెడ (జియోలైట్) సాంకేతికతను ఉపయోగిస్తుంది.

పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లోని ఆసుపత్రులలో కరోనా మహమ్మారి సమయంలో ఆక్సిజన్ సరఫరా చేయడానికి మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ సాంకేతికత ఉపయోగపడుతుంది. తమ అవసరాల కోసం ఆసుపత్రులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే సరఫరాల కోసం ఎదురు చూడకుండా తమ ఆవరణలోనే తక్కువ ఖర్చుతో సైట్ మెడికల్ ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసుకోగలుగుతాయి.

ఈ ప్లాంట్ ను నెలకొల్పడం ద్వారా ఎత్తులో మరియు మారుమూల ప్రాంతాలలో అరుదైన ఆక్సిజన్ సిలిండర్లపై ఆసుపత్రి ఆధారపడటాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఈశాన్య, లేహ్-లడఖ్ ప్రాంతంలోని కొన్ని సైనిక ప్రాంతాల్లో ఇప్పటికే మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ పనిచేస్తున్నది. ఈ ప్లాంట్ ఐస్ఓ1008, యూరోపియన్, యుఎస్ మరియు ఇండియన్ ఫార్మాకోపియా వంటి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. ప్లాంటులను ఏర్పాటు చేయడానికి న్యూ ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతంలో అయిదు ప్రాంతాలను గుర్తించడం జరిగింది.

380 మెడికల్ ఆక్సిజన్ ప్లాంటులను నెలకొల్పాలని నిర్ణయించిన డిఆర్‌డిఓ టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, బెంగళూరుకు 332, ట్రైడెంట్ న్యూమాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 48 ఆర్డర్లను ఇచ్చింది. పిఎం కేర్స్ నిధులతో నెలకు 125 ప్లాంట్లను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో మూడు నెలల్లో 500 మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయవచ్చని భావిస్తున్నారు.

కోవిడ్ -19 రోగులకు అవసరమైన ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేయడానికి మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్న డిఆర్‌డిఓ ను అభినందించిన రక్షణశాఖ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్ ఇది ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించడానికి సహాయపడుతుందని అన్నారు. ఆస్పత్రులు మరియు ఇతర ఆరోగ్య సంస్థలు ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడానికి డిఆర్‌డిఓ అవసరమైన సహకారాన్ని అందిస్తుందని రక్షణ శాఖ ఆర్‌అండ్‌డి కార్యదర్శి, డిఆర్‌డిఓ చైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి హామీ ఇచ్చారు.

అంబులెన్స్‌ల మోతతో హడలెత్తిపోతున్న జనం.

హైదరాబాద్ , ఏప్రిల్ 29:మహా నగరం రహదారులు ఎన్నో విపత్తులు.. మరెన్నో ఉద్యమాలకు సజీవ సాక్ష్యాలు. వందల ఏళ్లనాటి చారిత్రక సోయగాలకు, శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు వేదిక ఇది. ఎన్నో వైపరీత్యాలను తట్టుకుని ముందుకు సాగుతున్న నగరం హైదరాబాద్. లక్షలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. సామా న్యుడి నుంచి సంపన్నుల వరకూ అక్కున చేర్చుకుని ఆకలి తీరుస్తోంది. భవిష్యత్‌కు బోలెడంత భరోసా కల్పిస్తోంది. ఇప్పుడు కరోనా మహమ్మారితో లక్షలాది మందికి ఉపాధినిచ్చే హైదరాబాద్ నగరం అతలాకుతలం అవుతోంది. నిత్యం లక్షలాది వాహనాలతో 24 గంటలు ఎప్పుడు సందడిగా ఉండటం అటుంచి.. అంబులెన్స్‌ల మోతతో ఆగమాగం అవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరిస్థితి కనిపిస్తోంది. రోజురోజుకు కరోనా కేసులు పెరగడం.. గతేడాది కంటే సెకండ్ వేవ్‌లో మరణాల సంఖ్య పెరుగుతున్నది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం రాత్రి 9 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూ కూడా విధించడంతో పాటు నగరవ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో అంతటా నిశ్శబ్దం అలుముకున్నది. ఇంతటి చీకటిలో రాత్రి 9 గంటల నుంచి తెల్లవారుజామున వరకు అంబులెన్స్‌ల సైరన్ల మోతలతో నగరంలో కరోనా హోరును ప్రతిబింబిస్తున్నాయి. కరోనా బాధితులను ఆస్పత్రులకు తీసుకెళ్లేవి కొన్ని.. ఆఖరి క్షణాల్లో ఉన్న వారిని మెరుగైన ఆస్పత్రులకు మార్చేవి మరికొన్ని.. మహమ్మారితో పోరాడి ఓడిన వారి మృతదేహాలను శ్మశాన వాటికలకు తరలించేవి ఇంకొన్ని.. ఇలా ఎప్పుడు చూసిన అంబులెన్స్‌ల సైరన్ మోతలతో మహా నగర ప్రజలు ఉలిక్కి పడుతున్నారు. కరోనా కరళానృత్యంతో కళ్లెదుటే వందలాది మంది కన్ను మూస్తున్నారు. కిక్కిరిసిన ఆస్ప త్రులు, ఆరుబయట రోదన లు.. ఖాళీలేని పలు శ్మశానవాటికల వద్ద పరిస్థితిని చూస్తూ మౌనంగా దు:ఖిస్తూ కన్నీరు పెడుతున్న పరిస్థితి కనిపి స్తోంది. నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మరికొన్ని విచిత్ర పరిస్థితులు కనిపిస్తున్నాయి.మనిషికి ఏ రోగం వచ్చినా.. ఆస్పత్రికి తరలించేందుకు అంబులెన్స్ లేదా ఇతర వాహనం వస్తే.. కరోనా వచ్చిందనే ప్రచారం జరుగుతోంది. స్థానికులు భయాందోళనకు గురవుతూ ఇంటి నుంచి బయటకు రావడానికే జంకుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ మాయదారి రోగం ఎటు నుంచి ఎక్కడ కబళి స్తోందననే భయం ప్రతి ఒక్కరిని వెంట ాడుతోంది. ప్రజలు బయటికి రావడానికి జంకుతున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై నిషేదాజ్ఞలు కొనసాగింపు

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్. ఏప్రిల్ 29:(నేటినిజం ప్రతినిధి): సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను మేనెల 13వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది. మద్యంప్రియుల ఆగడాలకు కళ్ళెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డిజెలపై నిషేధాజ్ఞలు పొడగింపు

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను మేనెల 13వరకు పొడగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ విబి.కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా శబ్దకాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్‌ల వినియోగంపై నిషేదాజ్ఞలు విధించడం జరిగిందని పేర్కొన్నారు.

వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డిజె సౌండ్‌లను వినియోగిస్తున్న విషయం విదితమే. వివిధ కార్యక్రమాల నిర్వాహణకు మైక్‌సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఎసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏ ఏ ప్రాంతాల్లో ఏమేరకు ఏ స్థాయిలో మైక్‌సెట్‌లు వినియోగించాలో పరిమితులున్నాయని పేర్కొన్నారు. కమీషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు డిజెల వినియోగంపై యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందని, పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. నిషేదాజ్ఞలు ఉల్లఘించే వారిపై ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసుచట్టం, ఫసలి నిబంధనలనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ధాన్యం కొనుగోలు కేంద్రం..

ఆదిలాబాద్, ఏప్రిల్ 29: కాసిపేట మండలం మల్కెపెల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, రైతు సంక్షేమం కోసం తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఇంతకు ముందు రైతులు పండించిన ధాన్యం అమ్మకానికి దూరప్రాంతాలకు వెళ్లి లావాదేవాలు చేసేవారని, దాంతో దూర, ఆర్థిక భారం, సమయపాలనతో ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. రైతు పక్షపాతి కేసీఆర్ రైతు అందుబాలటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎంతో మేలు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచాన్ని కరోనా తీవ్రమవుతున్నందున ప్రజలంతా కోవిడ్ నిబందనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మి, సహకార సంఘం చైర్మన్ నీల రాంచందర్, వైస్ ఎంపిపి విక్రంరావు, బెల్లంపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ మంజుల రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మే డేను విజయవంతం చేయండి..

ఆదిలాబాద్, ఏప్రిల్ 29: కాసిపేట ప్రపంచ కార్మికుల దినోత్సవం 135వ మే డే దినోత్సవాన్ని కార్మికులు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు.మందమర్రి ఏరియా కాసిపేటగనిపై మే డే గోడ ప్రతులను విడుదల చేసిన అనంతరం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి ఉపాధ్యక్షులు దాగం మల్లేష్ మాట్లాడుతూ.. పని దినాల తగ్గింపు కోసం చికాగో నగరంలో అమర వీరుల పోరాట స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న, తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, శనివారం రోజున జరిగే కార్యక్రమాలలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయమాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యధర్శి బియ్యాల వెంకటస్వామి, నాయకులు మీనుగు లక్ష్మినారాయణ, కామెర రాములు, శ్రీనివాస్, రవీందర్, రాజేందర్, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో వసతులు..

ఆదిలాబాద్, ఏప్రిల్ 29: తాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన వసతులు లేక కరోనా టెస్టుల కోసం, టీకా వేయించుకునేందుకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆరోగ్య కేంద్రంలో సరైన వసతులు కల్పించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రామగోని మహిధర్‌గౌడ్ అన్న

సాహితీ చైతన్యం....శ్రీ శ్రీ ..

శ్రీ శ్రీ .. మొగ్గలు

అక్షరాన్ని అస్త్రంగా వాడుతూ
సమాజాన్ని నవచైతన్యంతో మేల్కొల్పినారు
సాహిత్యంలో మైలురాయి .. శ్రీ శ్రీ !

వినూత్న వస్తు శైలితో ..పాఠక
హృదయాలలో చెరగని ముద్ర వేసినారు
విప్లవాత్మక భావధార .. శ్రీశ్రీ !

శ్రామికులపై జరిగే దోపిడీకి స్పందిస్తూ
తన కలాన్ని కరవాలం చేసి పోరాడినారు
మడమ తిప్పని ధీశాలి .. శ్రీశ్రీ !

అగ్గిపుల్ల కుక్కపిల్ల కాదేదీ కవితకనర్హమంటూ
ఎందరిలోనో కవితావేషాన్ని రగిల్చినారు
యువతకు స్ఫూర్తి ప్రదాత .. శ్రీశ్రీ !

సుఖదుఃఖాలు జీవితంలో సహజమంటూ
అందరి చేరే దరి ఒక్కటేనన్నారు
సమాజ వాస్తవికత .. శ్రీశ్రీ !

భావ కవిత్వాన్ని చీల్చుకుని వచ్చి
అభ్యుదయ కవిత్వానికి గొప్పపునాది వేశారు
సామ్యవాద చైతన్యం .. శ్రీశ్రీ !!

పేద ధనిక తేడా లేకుండా విద్య అందరికీ
కావాలని తన కవిత్వంతో పిలుపునిచ్చారు
అపర కవితా విద్యానిధి .. శ్రీశ్రీ !

బడుగుల బాగు కొరకు అహర్నిశలు శ్రమిస్తూ
తన పాటలతో వెలుగులు పంచినారు
పేదల పాలిట పెన్నిధి .. శ్రీశ్రీ !

అంతరాలకు అతీతంగా తనకలానికి
పదును పెడుతూ యువశక్తిని ప్రోత్సహించారు
నవ శకానికి మార్గదర్శి .. శ్రీశ్రీ

సోమరితనం తమకే కాదు సమాజానికి
కూడా హాని చేస్తుందని నినదించారు
నిత్య బతుకు జీవనం .. శ్రీశ్రీ !

– సునీత బండారు
9440671530

శ్రీశ్రీ గారు అనితరసాధ్యులు.ఒక చరిత్ర సృష్టించిన మహామేధావి. గొప్ప సాహితీవేత్త .శ్రీశ్రీ గారి పద్యాల వేగంతో ప్రపంచపు దుమారం అంతా కొట్టి వేసి నవీన సమాజ స్థాపన కై తెలుగు కవిత్వాన్ని ఖండించి, దీవించి ,ఊగించి ,శాసించి, రక్షించిన మహా మనిషి. నూతన యుగ నిర్మాణం కోసం మానవజాతిని ఉద్ధరించడానికి కలం అనే కరవాలంతో ఒక చరిత్రను సృష్టించిన అద్భుత వ్యక్తి .తెలుగు సాహిత్యాన్ని ఉర్రూతలూగించి, అభ్యుదయ కవిత్వంతో శాసించి తనదైన ముద్ర వేసుకున్న గొప్ప కవి శ్రీ శ్రీ. హృదయ కంపనకు మాటల రూపాన్ని ఇవ్వడం తెలిసిన అరుదైన వ్యక్తి శ్రీ శ్రీ.. అభ్యుదయమే ఆరో ప్రాణంగా బతుకుతూ వినూత్న వస్తు శైలితో అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసిన అక్షర శిల్పి శ్రీ శ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) 30 ఏప్రిల్ 1910లో పూడిపెద్ది వెంకటరమణయ్య , అప్పలకొండ దంపతులకు జన్మించారు. ప్రజలు ఆకలితో అలమటించినప్పుడు ప్రేయసి కోసం ప్రణయ గీతాలు అప్పటి కవులు ఆలపించడం అప్పటి యువ కవులకు నచ్చలేదు. అందులో పఠాభి. శ్రీ శ్రీ వంటి యువకవులు పాత విలువలను ధ్వంసం చేస్తూ సామాజిక స్పృహ కలిగించే రచనలు చేయడం మొదలుపెట్టారు. పఠాబి గారు ఫిడేలు రాగాల డజన్ 1939లో ప్రచురించారు. కొత్తదనాన్ని ఆస్వాదిస్తూ ఆహ్వానిస్తూ శ్రీశ్రీ' ఫిడేలు రాగాల డజన్' కావ్యానికి పరిచయం ముందుమాట వ్రాసారు. ఈ నేపథ్యంలో 1943లో అభ్యుదయ రచయితల సంఘం ఏర్పడింది. అభ్యుదయ రచయితల సంఘం 1943లో ఏర్పడింది కానీ ,శ్రీ శ్రీ సుప్తాస్థితికలు 1929 లో రచించిన నాటినుండి అభ్యుదయకవిత్వం ఆరంభమైందిగా భావించవచ్చు .శ్రీరంగం శ్రీనివాసరావు సుప్తాస్థితికలు రాసి కాల్పనిక ఉద్యమ కవిత్వం ప్రభావం నుండి బయటపడ్డాడు. జయభేరి 1933 గీతంలో నేను సైతం ప్రపంచానికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను, నేను సైతం విశ్వ వృష్టికి అశ్రువొక్కటి ధారపోశాను అంటూ అభ్యుదయ కవిత్వానికి కొత్త బీజాలు వేశారు. 1933 –39 మధ్యకాలంలో శ్రీ శ్రీ రాసిన విద్యున్మా లికలు ,మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది మొదలైన గేయాలు వెలువడ్డాయి మరో ప్రపంచం అనే చారిత్రాత్మక గేయం అభ్యుదయ కవిత్వానికి నాంది గీతంగా మారింది .ఐదు నిమిషాల వ్యవధిలోనే ఈ గేయం రచించబడింది .1930 దాకా తెలుగు కవితలు శ్రీ శ్రీ ని నడిపిస్తే తర్వాత తెలుగు కవిత్వాన్ని శ్రీ శ్రీ నడిపించారు. ఈ శతాబ్దం నాది అని శ్రీశ్రీ స్వయంగా పేర్కొన్నారు .1950 లో 'శ్రీ శ్రీ' 'మహాప్రస్థానం' కవితాసంపుటికి చలం యోగ్యతా పత్రం వ్రాసారు .మహాప్రస్థానం మొదటి కవిత 'కొంపెల్ల జనార్ధనరావు కోసం 'అంటూ మొదలయ్యింది 'తల వంచుకు వెళ్ళిపోయావా నేస్తం /సెలవంటూ ఈ లోకాన్ని వదిలి/ తలపోసిన వేవీ కొనసాగక పోగా ...అంటూ మిత్రుడు వదిలేసి వెళ్లిన పోరాటపటిమను అందుకొని చాచిన హస్తాన్ని ఉంచుతూ మిత్రుని తనలో ఆవేశింప చేసుకొని మహాప్రస్థానాన్ని సృష్టించాడు. అజరామరమైనది స్నేహం, చావును కూడా జయించగలిగే స్నేహం అంటూ తన స్నేహితుడు గుర్తులు, ఆవేశాలు అన్ని ప్రోగు చేసుకుంటూ ముందుకు వచ్చిన పుస్తకమే మహాప్రస్థానం. ఋక్కులు కవితలో "కుక్కపిల్ల .అగ్గిపుల్ల. సబ్బుబిళ్ల హీనంగా చూడకు దేన్నీ కవితామయమేనోయ్ అన్నీ "అంటూ ప్రపంచం ఒక పద్మవ్యూహం కవిత్వం తీరని దాహం ...అంటూ కవిత్వం అంటే ఏమిటో తెలియని వారికి కూడా కవితావేశం కలిగించి కలం పట్టేలా చేసిన గొప్ప కవి శ్రీ శ్రీ. 'ఐ 'అనే కవితలో నేనొక దుర్గం /నాదొక స్వర్గం /అనర్గళం అనితరసాధ్యం నా మార్గం" అంటూ తనంటె ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప కవి శ్రీ శ్రీ. దేశ చరిత్రలు కవితలో ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వ కారణం నరజాతి సమస్తం పరపీడన పరాయణత్వం "అంటూ దోపిడీ వ్యవస్థ ఎక్కుపెట్టిన బాణమే శ్రీ శ్రీ.. ప్రతిజ్ఞ కవితలో పొలాల నన్నీ/ హలాల దున్నీ / ఇలా తలంలో హేమం పిండగ/జగానికంత సౌఖ్యం నిండగ/ విరామమెరుగక పరిశ్రమించే /బలం ధరిత్రికి బలి కావించే /కర్షక వీరుల కాయం నిండా/ కాలువకట్టే ఘర్మజలానికి/ ఘర్మజలానికి/ ధర్మ జలానికి /ఘర్మజలానికి ఖరీదు లేదోయ్..! నరాల బిగువూ /కరాల సత్తువ /పరాల వర్షం కురిపించాలని/ ప్రపంచ భాగ్యం వర్ధిల్లాలని/ గనిలో, పనిలో, కార్ఖానాలో/ పరిశ్రమిస్తూ/పరిప్లవిస్తూ /ధనిక స్వామికి దాస్యంచేసే/యంత్రభూతముల కోరలు తోమే /కార్మిక వీరుల కన్నుల నిండా/ కణకణమండే/ గలగల తొణికే/ విషాదాగ్నులు.విషాదాశ్రువులకు/ ఖరీదు కట్టే షరాబు లేదోయ్ అంటూ శ్రమ గురించి,రైతుల గురించి చాలా చక్కగా రాసారు చేదుపాట కవితలో.. ఔను నిజం ఔను నిజం / ఔను నిజం నీవన్నది /నీవన్నది నీవన్నది /నీవన్నది నిజం నిజం.,/ లేదు సుఖం లేదు సుఖం /లేదు సుఖం జగత్తులో/ బతుకు వృథా చదువు వృథా/కవిత వృథా! వృథా, వృథా..!మనమంతా బానిసలం/గానుగలం, పీనుగలం! వెనుక దగా, ముందు దగా /కుడి ఎడమల దగా దగా !మనదీ ఒక బతుకేనా? కుక్కల వలె నక్కల వలె/మనదీ ఒక బ్రతుకేనా /సందులలో పందుల వలె! నిజం సుమీ/ నీవన్నది నిజం సుమీ/ బ్రతుకు చాయ చదువు మాయ /కవిత కరక్కాయ సుమీ! లేదు సుఖం లేదు రసం!/ చేదు విషం జీవ ఫలం!/ జీవ ఫలం చేదు విషం/ చేదు విషంచేదు విషం. అంటూ ఒకరిని వంచించి మనల్ని మోసం చేసుకుంటూ బతుకుతున్న ఈ జీవితంలో చివరకు మిగిలేది చేదే నని చేదు పాట కవితతో తెలియజేసారు. సాహిత్యపరంగా వివిధ దేశాల్లో శ్రీ శ్రీ ఎన్నోమార్లు పర్యటించారు. ఎన్నో పురస్కారాలని పొందారు. 1983 జూన్ 15 వ తేదీన శ్రీ శ్రీ గారు మరణించారు. ఏ జీవన విధానం మంచి వ్యవస్థకు సహకరించదో అలాంటి వ్యవస్థను సూటిగా ప్రశ్నిస్తూ తెలుగు సాహిత్యంలోనే నూతన కవాటాలను తెరిచి యుగకర్తగా నిలిచిపోయారు.

(మహా కవి శ్రీ శ్రీ గారి జయంతి సందర్భంగా..)

–బండారు సునీత
9440671530

శ్రీ శ్రీగారి మెరుపులు

శ్రామిక దోపిడి
తగదని అన్నాడు
పెత్తందార్లపై తిరుగుబడి
అసలైన మంత్రమన్నాడు.!

ఆర్థిక అసమానతలను
వ్యతిరేకించాడు
కుల వివక్షను
విడనాడమన్నాడు ..!

ఇరవయ్యవ శతాబ్దపు
విప్లవ కవి
తెలుగు సాహిత్యపు
మహా కవి ..!

గ్రాంథిక బాషలో
రాయడం విడనాడాడు
మాత్రా చందస్సులో
కలం పట్టాడు ..!

భావకవిత్వమునకు బాసటగా
నిలబడ్డాడు
అభ్యుదయం దిశగా
కలాన్ని పరుగులుపెట్టించాడు .

కవిత్రయమంటే తన
ద్రుష్టిలో వేరేనన్నాడు
తిక్కన వేమన
గురజాడని చాటాడు .!

తిక్కన తెలుగుపదము
ఎక్కువగా వాడాడు
అందుకే కవిత్రయము
మొదటివాడు అన్నాడు..!

మేటికవి గురజాడ
అని అన్నాడు
అతని అడుగుజాడ
తన ఆదర్శమన్నాడు..!

సహజ కవయిన
వేమన గొప్పన్నాడు
అతనిదే అసలైన
కవిత్వమన్నాడు ..!

ప్రాసకు శ్లేషకు
పేరు గాంచాడు
చిన్ని అక్షరాలకు
విలువనిచ్చాడు..!

కొవ్వొత్తి రెండువైపులా
వెలగనివ్వగల శక్తి
ధిక్కార జ్వాలలా
కవితా శక్తి..!

అక్షరాలలో అగ్గిపుట్టించిన
సమర్థుడు
కవితలతోన చరితన
నిలిచాడు ..!

సమాజాన్ని నూతన దిశగా
పరుగులు పెట్టించాడు .
అభ్యుదయం దిశగా
బాటలు వేశాడు..!

నేను సైతమని
విప్లవాగ్ని రగిలించాడు
కార్మికుల కోసమని
కొత్తశకాన్ని తెచ్చాడు..!

అందమైన అబద్దాల
మంచికవిత్వం రాదన్నాడు
నిష్ఠూరమైన నిజాల
నుంచే కవిత్వమొస్తుందన్నాడు.!

– సునీత బండారు
9440671530

పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మహబూబాబాద్, ఏప్రిల్ 29:: పేదలను అభివృద్ధి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నెల్లికుదురు మండలంలోని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే పరమావధిగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

కరోనా నుంచి మనల్ని మనమే కాపాడుకోవాలి. కరోనా నేపథ్యంలో భౌతిక దూరం పాటించాలి. మాస్కులు ధరించాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, గోగుల రాజు, సుదగాని మురళి, నాయిని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కరోనా టీకా రెండో డోసు తీసుకున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగామ, ఏప్రిల్ 29: : జిల్లా ప్రధాన దవాఖానలో గురువారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కరోనా టీకా రెండో డోసు వేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యాక్సినేషన్ పై ప్రజల్లో అపోహ ఉందన్నారు. ఇది సరైంది కాదని ఆయన తెలిపారు.వ్యాక్సినేషన్ తీసుకోవడం వల్ల కరోనా మహమ్మారి నుంచి సురక్షితంగా బయట పడవచ్చు ముత్తిరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు టీకా వేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే మాస్కులు ధరిస్తూ.. శానిటైజ్ వాడుతూ.. భౌతిక దూరం పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

భారతీయులందరికీ ఉచిత వ్యాక్సిన్ : రాహుల్ డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:: భారతీయులందరికీ ఉచితంగా వ్యాక్సిన్ వేయాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పౌరులందరికీ ఎలాంటి చార్జి వసూలు చేయకుండా వ్యాక్సినేషన్ ప్రక్రియ అమలు చేయాలని కోరారు. ఈసారి ప్రజలందరికీ వ్యాక్సిన్ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని ఆయన ట్వీట్ చేశారు.ఫ్రీ అనే పదానికి డిక్షనరీ అర్థాన్ని తెలుపుతూ రాహుల్ ట్వీట్ లో ప్రస్తావించారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు సైతం అన్ని వయసుల వారికి ఉచితంగా వ్యాక్సిన్ వేయాలని కోరారు. ఇక వ్యాక్సిన్లకు కొరత లేకుండా అన్ని చర్యలూ చేపడతామని రాష్ట్రాలకు తగినంతగా వ్యాక్సిన్ సరఫరాలు చేపట్టామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ పేర్కొన్నారు.

కొవిడ్ వ్యాక్సిన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన మంత్రి ఎర్రబెల్లి

వరంగల్ అర్బన్ , ఏప్రిల్ 29:: కరోనా నివారణ కోసం మే 1వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18 సంవత్సరాలు పైబడిన వారందరికి ఉచితంగా కొవిడ్ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు.

హన్మకొండ పోచమ్మ కుంట అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహిస్తున్న కొవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియను గురువారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరితో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వ్యాక్సినేషన్ ప్రక్రియలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచిడి వచ్చే టీకాల సంగతి ఎలా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో టీకాలను సమకూర్చుకోవడంపై దృష్టి పెట్టిందని ఆయన తెలిపారు.ఉచితంగా కొవిడ్ వ్యాక్సిన్ వేయాలన్న సీఎం కేసీఆర్ నిర్ణయం చారిత్రాత్మకమని మంత్రి తెలిపారు.వరంగల్ అర్బన్ జిల్లా వ్యాక్సినేషన్ కోసం ఏర్పాటు చేసిన 58 కేంద్రాల ద్వారా నిన్నటి వరకు లక్షా 82 వేల 507 మందికి వ్యాక్సిన్ ఇచ్చామని మంత్రి తెలిపారు.

ప్రజలు ఏ విదమైన భయభ్రాంతులకు గురికావొద్దు. కరోనా సోకిన వారికి చికిత్స కోసం కావాల్సిన పడకలు, మందులు, ఆక్సిజన్‌కు కొరత లేదని ఆయన తెలిపారు.

మహాకవి శ్రీశ్రీకి నివాళులు

మన దేశం గర్వించదగ్గ కవులలో శ్రీశ్రీగారు ఒక్కరు. "నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను" అని శ్రామికులను, కర్షకులను తెలుగుజాతిని తన రచనలతో మేల్కొల్పిన ఒక యుగ పురుషుడు.

పదండి పదండి ముందుకు తొసుకు పదండి అని విప్లవ గీతాలను వ్రాస్తునే ఆడపిల్ల అగ్గిపుల్ల కుక్కపిల్ల, సబ్బుబిల్ల కాదేది కవిత కనర్హం" అని పామరులకు సైతం అర్థమయ్యేలా ఎన్నో కవితలను వ్రాసి జనం మెచ్చిన కవిగా పేరు గాంచారు.

"ఉందిలే మంచి కాలం ముందు ముందునా అందరూ సుఖపడాలి" అని సినిమా పాటలు వ్రాస్తూనే "ఎవరో వస్తారని ఎదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా.. నిజం మరచి నిదురపోకుమా" అని చక్కటి సందేశాలను తెలుగువారికి అందించారు శ్రీరంగం శ్రీనివాసరావుగారు.

విప్లవ గీతాలకు ఆద్యుడు శ్రీ అన్న ముద్రను చెరపెస్తూ "కల కానిది విలువైనది బ్రతుకు కన్నీటి ధారలలోనే బలి చెయ్యకు" అంటూ విషాద గీతాలను కూడా వ్రాశారు. "నా హృదయంలో నిదురించే చెలి, అనే ప్రేమ గీతాలను సైతం ఎన్నో రచించారు. దేశంలో ప్రజలు పడుతున్న పాట్లను "ఆకాశం అంటుకునే ధరలొక వైపు, అంతులేని నిరుద్యోగ మింకొంకవైపు, అవినీతి బంధుప్రీతి" అని విశదీకరిస్తూ స్వార్థనాయకుల చేతిలో నుండి ఈ దేశం ఎప్పుడూ బాగుపడునోనని 60 సంవత్సరాల క్రితమె బడుగు వారి జీవితాలను తన గీతాలతో లోకానికి అందించిన మహాకవి శ్రీశ్రీ.

శ్రీశ్రీగారు నాస్తికుడైనప్పటికీ ఎదో ఒక శక్తి ఈ ప్రపంచాన్ని నడుపుతుంది అని విశధీకరిస్తూనే "దేవుడు చేసిన మనుషుల్లారా మనుషులు చేసిన దేవుల్లారా అని ఎలిగెత్తిన ఆ కలమె "బొమ్మను చేసి ప్రాణం పోసి అడేవు నికిది వేడుక అంటూ ఆ దైవాన్ని పరోక్షంగా నిలదీస్తాడు మరో గీతంలో..

శ్రీశ్రీగారు ఈ దేశంలో పుట్టడం తెలుగువారు చేసుకున్న పుణ్యఫలం అనటంలో ఏ మాత్రం సందేహం లేదు. శబ్ద ప్రయోగంలో వారికి వారే సాటి. జనాన్ని జాగృతం చేసిన మహాకవి విప్లవ కవిగా, అభ్యుదయ రచయితగా "మహా ప్రస్థానం ఖడ్గ సృష్టి" మరియు ఎన్నో కావ్యాలను రచియించి జాతీయ అవార్డు అందుకున్న తొలి తెలుగు రచయిత శ్రీశ్రీగారు.

ఇతర భాషా చిత్రాలను తెలుగులోకి అనువాదం చేస్తూ "డబ్బింగ్ కింగ్"గా కీర్తిగాంచారు. వాగ్దానం చిత్రానికి వారు వ్రాసిన "హరికథ" మరువలేనిది. వీణ పాటలు వీర ప్రత్యేకత అని చెప్పాలి. విప్లవ గీతాలు వ్రాసి "ఎర్ర పాటల వేగుచుక్కగా తెలుగువారి మనసులలో నిలిచిపోయారు. సుమారు మూడు దశాబ్దాలుగా తెలుగు చిత్రసీమలో ఎన్నో వందల పాటలను వ్రాసి మరో ప్రపంచానికి బయలుదేరిన బాటసారి శ్రీశ్రీగారు.

"తెలుగు వీర లేవరా దీక్ష బూని సాగరా" అంటూ తెల్లవారి పాలనను కండ్లకు కట్టినట్టు చెప్పడమే కాకుండా, స్వతంత్ర పోరాటంలో భారతీయుని నిద్ర లేపుతూ ఆవేశం ఆక్రోషాన్ని తనదైన బాణీలో ఆ పాటను వ్రాశారు. "సమరానికి నేడు ప్రారంభం యమరాజుకు మూడేను ప్రారబ్దం" అంటూ మరో పాటలో నాటి "ఎమర్జెన్సీని" గుర్తు చేస్తారు.

తెలుగు ప్రభుత్వాలు శ్రీశ్రీ జయంతి ఉత్సావాలు మరిచిన తెలుగు సాహిత్యం ఉన్నంత వరకు తెలుగు పాట బ్రతుకున్నంత కాలం ప్రతి తెలుగువాడి నాలుకపై నాట్యమాడుతూనే వుంటాయి శ్రీశ్రీ గీతాలు.

(30 ఏప్రిల్ శ్రీశ్రీగారి జయంతి సందర్భంగా...)

– నేతాజీ
సెల్: 9849636389

టిటికె ప్రెస్టీజ్ యొక్క గ్రైండర్ పిడబ్ల్యుజి మార్కెట్లోకి

హైదరాబాద్ , ఏప్రిల్ 29: ప్రముఖ మై టిటికె ప్రెస్టేజ్ తన నూతన ఉత్పత్తిని వినియోగ దారుల కోసం మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. దోసలు, మృదువైన ఇడ్లిస్ లేదా మెత్తటి వడాస్ వంటి రుచికరమైన పదార్థాల కోసం తడి గ్రైండర్ బ్యాటర్స్ కలగలుపును సిద్ధం చేస్తుంది. గ్రౌండింగ్ యొక్క ఇబ్బందిని తొలగించడానికి అప్రయత్నంగా అనుభవాన్ని ఆస్వాదించడానికి, టిటికె ప్రెస్టీజ్ యొక్క కొత్త తడి గ్రైండర్ పిడబ్ల్యుజి 11 వినియోగదారులకు ఉపయోగంగా ఉంటుందని సంస్థ విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. వేగవంతమైన, సమర్థవంతమైన కొబ్బరి స్క్రాపింగ్ కోసం కొబ్బరి స్క్రాపర్, పిండిని పిసికి కలుపుటకు అటా కండర అటాచ్మెంట్ వంటి అనుకూలమైన జోడింపులతో కూడి ఉంటుంది. పరాఠాలు, చపాతీలు, పేదలు మొదలైనవారికి. కాంపాక్ట్ డిజైన్, తక్కువ స్థలాన్ని ఆక్రమించింది మరియు పోర్టబుల్. ఇది తడి గ్రైండర్ను ఎక్కడైనా ఉపయోగించడానికి సులభం చేస్తుంది. తడి గ్రైండర్లో అధిక నాణ్యత గల గ్రానైట్ గ్రౌండింగ్ రాళ్ళు ఉన్నాయి, ఇది పిండి యొక్క ప్రామాణికమైన రుచులను సంరక్షిస్తుంది మరియు నిలుపుకుంటుంది. 2 లీటర్ స్టెయిన్లెస్ స్టీల్ డ్రమ్, మిర్రర్ ఫినిషింగ్ చాలా మన్నికైనది మరియు శుభ్రపరచడం సులభం. హెవీ డ్యూటీ 200చి మోటారు అన్ని గ్రౌండింగ్ అవసరాలకు ఇది పరిపూర్ణంగా ఉంటుంది. పిడబ్ల్యుజి 11 ఐఎన్ఆర్ 6195 కు రిటైల్ అవుతుందిఇది ప్రెస్టీజ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్‌లో మరియు కర్ణాటక, తెలుగు రాష్ట్రలలో ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్లలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంది.

డ్యూరోఫ్లెక్స్ సౌండ్స్ ఆఫ్ స్లీప్ సీజన్ 1 ను క్లాసిక్ తెలుగు లాలిపాటతో ముగిస్తుంది

విజయవాడ, ఏప్రిల్ 29:డ్యూరోఫ్లెక్స్ సౌండ్స్ ఆఫ్ స్లీప్ అనేది ఒక ప్రత్యేకమైన డిజిటల్ మ్యూజిక్ సిరీస్, ఇది దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పాత, క్లాసిక్ లాలిపాటల ప్రదర్శనలతో మన గత జ్ఞాపకాలకు తిరిగి తీసుకువెళుతుంది. నిద్రపుచ్చడానికి సంగీతం యొక్క పాత్రను అన్వేషిస్తూ, బ్రాండ్ ఐదు అందమైన ప్రాంతీయ లాలిపాటలను విడుదల చేసింది, ఇది డ్యూరోఫ్లెక్స్ మరియు సోనీ మ్యూజిక్ ఇండియా యొక్క యూట్యూబ్ మరియు సోషల్ ఛానెళ్లలో మొత్తం 11.5 మిలియన్లకు పైగావీక్షణలను విజయవంతంగా సంపాదించింది. ఈ వారం, డ్యూరోఫ్లెక్స్ వారి ప్రత్యేకమైన సంగీత శ్రేణి యొక్క సీజన్ 1 మరియు వారి ఆరవదైన చివరి ట్రాక్, క్లాసిక్ తెలుగు లాలిపాటతో ముగిస్తుంది.

పిల్లల కోసం ప్రసిద్ధ తెలుగు పాట, 'చందమామా రావే', తెలంగాణలో పిల్లలు మాత్రమే కాకుండా, పెద్దలు కూడా గుర్తించిన, ఇష్టపడే లాలిపాటలలో ఒకటి. ఇది ఒక క్లాసిక్ దీన్ని రాష్ట్ర ప్రజలు తమ బాల్యం అంతా వింటూ పెరిగారు, పెద్దలకు కూడాజ్ఞాపకాల యొక్క వెచ్చని భావాన్ని తీసుకువస్తుంది. దక్షిణ భారతదేశంలోని అత్యంత మంత్రముగ్ధులను చేసే స్వరాలలో ఒకటైన, గీతా మాధురితో అందమైన ఈ పాట పునఃసృష్టి చేయబడింది. ఈ కలలు కనే ప్రశాంతమైన పాటకు గీతా మాధురి యొక్క ఆత్మీయమైన గాత్రం, మీకు ప్రశాంతమైన మరియు కలతలేని నిద్రను అందిస్తుంది. ఈ కార్యక్రమం ముగింపు గురించి మాట్లాడుతూ, శ్రీమతి మురార్కా తన భావాలను ఇలా జతచేశారు,"గత కొన్ని వారాలు బ్రాండ్ కొరకు చాలా ఉత్తేజకరమైనవి,సహకారాలు, అపారమైన ప్రతిస్పందన మరియు ఫీడ్‌బ్యాక్‌లు సీజన్ 1ను చాలా ప్రత్యేకమైన జ్ఞాపకంగా మార్చాయి. దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది వ్యక్తులను కలవటానికి మరియు మంచి నాణ్యమైన నిద్ర యొక్క ప్రాముఖ్యత యొక్క సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ఇటువంటి ప్రత్యేకమైన మరియు సృజనాత్మక కార్యక్రమాలను ప్రవేశపెట్టడం కొనసాగించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 29: (నేటినిజం ప్రతినిధి): రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సనుగుల సింగిల్ విండో చైర్మన్ జలగం కిషన్ రావు అన్నారు, గురువారం సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోలింగంపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు,

ఈ సందర్భంగాసింగిల్విండో చైర్మన్ జలగం కిషన్ రావు మాట్లాడుతూ కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ ఎప్పటికప్పుడు మాస్కులు ధరిస్తూ, కరోనా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, రైతులు పండించిన ధాన్యాన్ని శుద్ధిచేసి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు,

ఈ కార్యక్రమంలో సర్పంచ్ దప్పుల లక్ష్మి, ఎంపీటీసీ పెగ్గేర్ల రమేష్ రావు, ఉపసర్పంచు జలగం ముకుందరావు, డైరెక్టర్ గుడిసె లక్ష్మీనర్సవ్వ ముఖ్య కార్యనిర్వహణ అధికారి స్వర్గం శ్రీవర్ధన్ , వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, వార్డ్ సభ్యులు, రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు,

వైద్య పరికరాలు వచ్చిన వెంటనే ఆసుపత్రి ప్రారంభానికి ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్

–తిప్పాపూర్ లోని వంద పడకల ఆసుపత్రికి తనిఖీ చేసిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 29: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం తుది దశకు చేరుకుందని, వైద్య పరికరాలు వచ్చిన వెంటనే ఆసుపత్రి ప్రారంభానికి ఏర్పాట్లు చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ పేర్కొన్నారు.గురువారం ఆయన వేములవాడ లోని తిప్పాపూర్ లో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సంబంధిత వైద్యాధికారులు, కాంట్రాక్టర్ లతో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి, వివరాలు ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మొదటగా 12 ఐసీయూ పడకలు, 10 జనరల్ పడకలు అందుబాటులో ఉండనున్నాయని వెల్లడించారు. విద్యుత్ కనెక్షన్ పూర్తి అయిందని, ప్రగతిలో ఉన్న తదితర అంతర్గత పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిబంధనల మేరకు ఫైర్ సిలిండర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్య పరికరాలు, కావాలసిన సామాగ్రి వచ్చిన వెంటనే ఆసుపత్రిని ప్రారంభించడానికి ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భన